

# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 23-09-2022 సంపుటి : 04 సంచిక : 32 పేజీలు : 4 వెల : రూ 3-00


# ఆ జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెట్టండి: సీఎం జగన్



తాడేపల్లి: ఇళ్ల నిర్మాణంపై గృహ నిర్మాణ, రెవెన్యూ, పురపాలక–పట్టణాభివృద్ధి, గిరిజన సంక్షేమశాఖలతో తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. గృహనిర్మాణంలో ప్రగతిపై సమగ్రంగా సమీక్షించారు. గత సమావేశాల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల అమలు తీరును కూడా అధికారులు వివరించారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకూ రూ. 4,318 కోట్ల విలువైన పనులు చేశామని అధికారులు వివరించారు. తొలి విడతలో 15.6 లక్షలు, రెండో విడతలో 5.65 లక్షలు మొత్తంగా 21.25 లక్షల ఇళ్లను మంజూరు చేశామని, పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అధి?కారులు తెలిపారు. వర్షాలు తగ్గగానే ప్రతి వారం కూడా ఇళ్ల నిర్మాణం ఊపందుకుంటుందని, అక్టోబరు నుంచి వారానికి 70 వేల ఇళ్ల చొప్పున ఒక దశ నుంచి వేరే దశకు నిర్మాణం అయ్యేలా ప్రణాళికలు రూపొందించుకున్నామని అధికారులు పేర్కొన్నారు. ఆప్షన్–3 (ప్రభుత్వమే కట్టించి ఇవ్వాలన్న) ఎంపిక చేసుకున్న ఇళ్ల పనులు కూడా వేగవంతం చేస్తున్నామన్న అధికారులు.. ప్రతి వారం కూడా నిర్మాణ సంస్థలతో సమీక్ష చేస్తున్నామని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ ఏమన్నారంటే...:

హౌసింగ్‌కు అత్యంత ప్రాధాన్య ఇస్తున్నాం

ఇళ్ల నిర్మాణంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలి

గృహనిర్మాణంలో వెనకబడ్డ జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెట్టండి

ఏజెన్సీ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్న సీఎం

ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే సరికి జగనన్న కాలనీల్లో డ్రైనేజీ, కరెంటు, తాగునీరు లాంటి కనీస వసతులు కల్పించాలన్న సీఎం

కనీస మౌలిక సౌకర్యాల కల్పనలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దన్న సీఎం

కాలనీల పరంగా ప్రాధాన్యతా పనులపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకుని, ఆమేరకు పనులు చేపట్టాలని సీఎం ఆదేశం

ఇప్పటికే పనులు పూర్తయిన వాటిని లబ్ధిదారులకు అందిస్తున్నామన్న అధికారులు

డిసెంబరు నాటికి అన్నింటినీ కూడా లబ్ధిదారులకు అందిస్తామన్న అధికారులు

సీఎం ఆదేశాల మేరకు టిడ్కో ఇళ్లలో మౌలిక సదుపాయ కల్పనా పనులు అత్యంత నాణ్యతతో చేపడుతున్నామన్న అధికారులు

టిడ్కో ఇళ్ల నిర్వహణపైనా ప్రత్యేక దృష్టిపెట్టామన్న అధికారులు

టిడ్కో ఇళ్ల నిర్వహణపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్న సీఎం

దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లోగా పట్టాలు అందించే కార్యక్రమంపైనా సీఎం సమీక్ష

ఇప్పటికే 96.8 వేల మందికి పట్టాలు ఇచ్చామన్న అధికారులు

మరో 1.07 లక్షల మందికి పట్టాలు ఇవ్వడానికి సన్నద్ధమవుతున్నామన్న అధికారులు

ఈ సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి (గిరిజన సంక్షేమశాఖ) పీడిక రాజన్నదొర, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, సీఎస్ సమీర్ శర్మ, ఏపీఎస్‌హెచ్‌సీఎల్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ జి సాయి ప్రసాద్, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె విజయానంద్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు ఆనంద కుమార్ జా, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే, సర్వే సెటిల్మెంట్స్ అండ్ లాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ జైన్, ఆర్థిక శాఖ కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, ఏపీ టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జాతీయరహదారుల వెంట మొక్కలు నాటాలి

### బయో ఇథనాల్‌లో వాహనాల కాలుష్యానికి చెక్

### రాజమండ్రిలో పలు ఫ్లై ఓవర్లకు గడ్కరీ శంకుస్థాపన





రాజమండ్రి,సెప్టెంబర్ 22 ): జాతీయ రహదారుల వెంబడి పెద్ద మొత్తంలో మొక్కలు నాటి వాతావరణాన్ని కాలుష్యరహితంగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. చక్కెర ద్రావకం నుంచి బయో ఇంధనాన్ని తయారుచేసేందుకు కేంద్రం ప్రణాళికలు సిద్ధం చేసిందని చెప్పారు. అలాగే, మొలాసిస్, నూకల నుంచి బయోఇథనాల్ తయారుచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వందశాతం బయో ఇథనాల్‌తో వాహనాలు నడిపేలా చర్యలు తీసుకున్నప్పుడే కాలుష్యాన్ని పారదోలవచ్చునన్నారు. భవిష్యత్ అంతా హైడ్రోజన్‌తో నడిచే వాహనాలదే అని చెప్పారు.కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గురువారం రాజమండ్రిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఐదు ఫ్లై ఓవర్లకు శంకుస్థాపన చేశారు. ఈ ఐదింటిని 216 నేషనల్ హైవేపై నిర్మిస్తుండటం విశేషం. రాజమండ్రిలోని ఆర్ట్స్ కాలేజీ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగసభ వేదికపై నుంచి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగసభలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. గతంలో వచ్చినప్పుడు ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నదన్నారు. కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుండటం వల్ల విచారం వ్యక్తం చేశారు. అంతకుముందు రాజమండ్రి విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు, పలువురు ఎంపీలు, రాష్ట్ర అధికారులు, బీజేపీ నేతలు కేంద్ర మంత్రికి సాదర స్వాగతం పలికారు. జాతీయ రహదారి నంబర్ 216 పై మోరంపూడి, జొన్నాడ జంక్షన్, ఉండ్రాజవరం జంక్షన్, తేతాలి, కైకవరం వద్ద నాలుగు లేన్ల ÷÷–లఓల్గ÷వర్లను నిర్మిస్తున్నారు. ఇందుకు దాదాపు రూ.3 వేల కోట్ల నిధులు కేటాయించారు. అలాగే, వాకలపూడి–ఉప్పాడ–అన్నవరం జాతీయ రహదారిపై లేనింగ్, సామర్లకోట–అచ్చంపేట జంక్షన్ హైవేపై 4 లేనింగ్, రంపచోడవరం నుంచి కొయ్యూరి వరకు జాతీయ రహదారిపై 2 లేన్ల నిర్మాణం పనులకు కూడా నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రవాణాశాఖ మంత్రి రామలింగేశ్వరరావు, ఎంపీలు భరత్‌రామ్, పిల్లి సుభాష్‌చంద్రబోస్, స్థానిక ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బీజేపీ ఏపీ చీఫ్ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# రష్యాను శిక్షించాల్సిందే: యూఎన్‌లో జెలెన్‌స్కీ



న్యూయార్క్: ఉక్రెయిన్‌పై దాడికి దిగిన రష్యాను శిక్షించాల్సిందే అంటూ జెలెన్‌స్కీ తెలిపారు. న్యూయార్క్‌లోని యూఎన్ జనరల్ అసెంబ్లీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రీ రికార్డింగ్ వీడియోను జనరల్ అసెంబ్లీలో ప్లే చేశారు. ప్రత్యేక యుద్ధ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని, యుద్ధ నేరాలకు పాల్పడిన రష్యాపై విచారణ చేపట్టాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ డిమాండ్ చేశారు. తమకు మరింత సైనిక సహాయాన్ని అందించాలని, ప్రపంచం ముందు రష్యాకు శిక్ష వేయాలని కోరారు. జెలెన్‌స్కీ ప్రసంగం ప్లే అవుతున్న సమయంలో.. జనరల్ అసెంబ్లీలో ఉన్న చాలా మంది సభ్యులు లేచి నిలబడి చప్పట్లు కొట్టారు. అనైతిక పద్ధతిలో యుద్ధానికి దిగిన రష్యా.. వినాశకర పరిస్థితుల్ని సృష్టిస్తోందని అన్నారు. మరో వైపు 3 లక్షల మంది రిజర్వ్ సైనికుల్ని రంగంలోకి దింపేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు పుతిన్ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. పుతిన్ చేసిన ప్రకటన చూస్తే వాళు శాంతి చర్చల పట్ల కట్టుబడి లేరని తెలుస్తోందని జెలెన్‌స్కీ అన్నారు.

# 5 రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం..

### 340 కోట్లు ఖర్చు చేసిన బీజేపీ

న్యూఢిల్లీ: ఈ ఏడాది అయిదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. అయితే ఆ రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం కోసం బీజేపీ సుమారు 340 కోట్లు ఖర్చు చేసినట్లు ఎన్నికల సంఘం రిపోర్ట్ ద్వారా వెల్లడైంది. ఇక ఆ రాష్ట్రాల్లోనే కాంగ్రెస్ పార్టీ తమ ప్రచారం కోసం సుమారు 194 కోట్లు ఖర్చు చేసినట్లు ఈసీ తెలిపింది. బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన ఎన్నికల ఖర్చు రిపోర్ట్‌లను ఎన్నికల కమిషన్ రిలీజ్ చేసింది. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీ తమ పార్టీ ప్రచారం కోసం 340 కోట్లు ఖర్చు చేసింది. యూపీలో 221, మణిపూర్‌లో 23, ఉత్తరాఖండ్‌లో 43, పంజాబ్‌లో 36, గోవాలో 19 కోట్లు ఖర్చు చేసింది బీజేపీ. ఈ 5 రాష్ట్రాల్లోనే 194 కోట్లు ఖర్చు చేసినట్లు కాంగ్రెస పార్టీ ఈసీకి ఇచ్చిన తన నివేదికలో తెలిపింది.



# ఎన్టీఆర్ పేరుమార్పు అనాగరిక చర్య : చంద్రబాబు



అమరావతి : ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ పేరుమార్పు బిల్లును వెనక్కితీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్‌ను టీడీపీ అధినేత చంద్రబాబు కోరారు. ఈమేరకు ఇవాళ రాజ్‌భవన్‌లో టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వం తీరుపై ఫిర్యాదు చేశారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ ఏపీ అసెంబ్లీలో చీకటి జీవో తీసుకొచ్చి ఎన్టీఆర్ వర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ పేరుపెట్టడం అనాగరిక చర్యగా అభివర్ణించారు. ఎన్టీఆర్ ఆంధ్రప్రజలు ఆరాధ్యదైవమని, నటుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయి నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. రాజకీయ, సినీరంగాల్లో ఎన్టీఆర్ ఒక క్రియేటర్‌గా నిలిచిపోయారని అన్నారు.పేద ప్రజల భవిష్యత్ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ఎన్టీఆర్ ప్రారంభించారని తెలిపారు. ముఖ్య మంత్రిగా ఎన్టీఆర్ వైద్యరంగానికి అనేక సేవలు చేశారని ఆయన హయంలోనే 1986లో ఆరోగ్య వర్సిటీని ప్రారంభించారని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలకు గాను తాను

1998లో ఆరోగ్యవర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టానని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో ఆంధ్రలో 32 మెడికల్ కళాశాలలు వచ్చాయని తెలిపారు.అబద్దాల కోరుఅసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెప్పిన ముఖ్యమంత్రి తాను ఎన్నడూ చూడలేదని అన్నారు. తాను రెండువేల కోట్ల రూపాయలతో ఎయిమ్స్ ను తీసుకొచ్చామని తెలిపారు. ఎన్టీఆర్ పేరు మార్పు గురించి ఆత్మతో మాట్లాడడం కాదు తండ్రి వైఎస్సార్‌తో మాట్లాడినాడేమోనని ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ కంటే రాజశేఖర్‌రెడ్డి గొప్పవ్యక్తని చెప్పుకోవడానికైనా సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. ఒక విశ్వ విద్యాలయానికి పేరు మార్చాలంటే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పర్మిషన్ తీసుకున్నారా అని ప్రశ్నించారు.విశ్వ విద్యాలయానికి వైస్‌చాన్స్‌లర్‌గా ఉన్న గవర్నర్ అనుమతి తీసుకోకుండా జగన్ గవర్నర్ వ్యవస్థను కించపరిచే విధంగా వ్యవహరించారని ఆరోపించారు. గడిచిన మూడేండ్లుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఆహారం అందించడం లేదని, మందులు అందడం లేదని ఆరోపించారు. జగన్ తీసుకున్న నిర్ణయం స్వయాన ఆయన చెల్లెలు షర్మిల తప్పుబట్టారని తెలిపారు. అవసరమైతే కళాశాలలు కట్టి పేర్లు పెట్టుకోవాలని సూచించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లును తిరస్కరించాలని గవర్నర్‌ను కోరినట్లు చంద్రబాబు వివరించారు.

# ఎన్టీఆర్ పేరును మార్చడం కరెక్ట్ కాదు

### జగన్ తీరుపై షర్మిల వ్యాఖ్యలు



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయంగా పేరు మార్చడంపై ఏపీ సీఎం జగన్ సోదరి షర్మిల తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు పెట్టడం అది మనకే గౌరవం అని అభిప్రాయపడ్డారు. ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరుకున్న పవిత్రత గంగలో కలిసిపోతుందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయంగా పేరు మారుస్తూ జగన్ సర్కార్ అసెంబ్లీలో సవరణ బిల్లును తీసుకొచ్చి ఆమోదింపజేసుకున్నది. దాంతో ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్పుపై సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. ఇప్పటికే అధికార భాషా సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తన పదవులకు రాజీనామా చేశారు. అలాగే, వైసీపీ వల్లభనేని వంశీ కూడా వ్యతిరేకంగా స్పందించారు. బీజేపీ, టీడీపీ, జనసేన, కమ్యూనిస్ట్ పార్టీలు కూడా జగన్ ప్రభుత్వం నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ నేపథ్యంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు, జగన్ సోదరి వైఎస్ షర్మిల కూడా స్పందించారు. పేరు మార్చడం కరెక్ట్ కాదన్నారు. దాని పవిత్రత దెబ్బతింటుందని.. ఇలా పేర్లు మార్చుకుంటూ పోతే చివరకు పేర్లు మిగలవన్నారు. జనాలకు కూడా కన్ఫ్యూజన్‌లోకి నెట్టివేసేలా తయారవుతుందని అభిప్రాయపడ్డారు. పేరు మార్చడం వల్ల మనకు మనమే అగౌరవపర్చుకుంటున్నట్లు ఉంటుందని చెప్పారు. ఎన్టీఆర్ పేరు పెట్టడం అదో గౌరవమని, ఇప్పుడు పేరు మార్చడం వల్ల ఆయనకు అగౌరవం ఆపాదించినట్లు అవుతుందని పేర్కొన్నారు.

# 11వ రోజుకు చేరుకున్న అమరావతి మహాపాదయాత్ర

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధాని అమరావతినే కొనసాగించాలంటూ అమరావతి పరిరక్షణ సమితి, జేఏసీ నాయకులు చేపట్టిన పాదయాత్ర 11వ రోజుకు చేరుకుంది. ఇవాళ కృష్ణా జిల్లా గుండుపాలెం నుంచి మహాపాదయాత్ర ప్రారంభమైంది. జేఏసీ నాయకులు శివారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సీఆర్‌డీఏ చట్టానికి సవరణలు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు.ఈ చట్టానికి సవరణలు చేయకుండా యథావిధిగా అమలు చేయాలని హైకోర్టు ఆదేశించినా ప్రభుత్వం మాత్రం అవేమి పట్టించుకోకుండా సవరణ బిల్లుకు సవరణలు చేస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టడంపై కోర్టుకు వెళ్తామని పేర్కొన్నారు. రైతులు చేపట్టిన అమరావతి నుంచి అరసపల్లి వరకు మహాపాదయాత్రకు వస్తున్న జనాధరణ చూసి ప్రభుత్వం ఓర్వలేక పోతుందని ఆరోపించారు.

# సంపాదకీయం

శుక్రవారం 23-09-2022

## 2047 నాటికి విజ్ఞాన ఆర్థిక వ్యవస్థ

కేంద్ర ప్రభుత్వం తన విజన్ ఇండియా 2047 లక్ష్యసాధన కోసం పరిశోధన, సృజనాత్మకత, టెక్నాలజీలను ప్రధాన చోదక శక్తులుగా గుర్తించింది. ఈ లెక్కన 2047 నాటికి భారత్ ఒక విజ్ఞాన ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. స్థానికంగా ఆలోచిస్తూ, విస్తారంగా ప్రపంచ ప్రభావం కలిగించే స్టార్టప్, వ్యాపార సంస్థలను ప్రోత్సహిస్తుంది. ఆరోగ్య సంరక్షణ రంగాన్ని డిజిటల్ పరివర్తనవైపు తీసుకెళ్లే క్షేత్రస్థాయి కార్యాచరణకు ఇప్పటికే పునాది పడింది. 2025 నాటికి దేశ స్థూల జాతీయోత్పత్తిలో 2.5 శాతాన్ని ఆరోగ్య సంరక్షణ రంగంపై వెచ్చించేలా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. నాణ్యమైన సార్వత్రిక ఆరోగ్య సంరక్షణను నిజంగా అందించడానికి 2047 సంవత్సారానికి దాన్ని 5 శాతం పెంచేందుకు తప్పకుండా సన్నద్ధం కావాలి. స్వాతంత్ర్యం సిద్ధించి వంద సంవత్సరాలు పూర్తయ్యే నాటికి మనదేశం గ్లోబల్ ఇన్నో వేషన్ లీడర్ కావాలనేది నా విజన్. ఆరోగ్యరంగం, విద్య, నిలకడైన జీవితాన్ని సమానంగా అందుకుంటూ ఒక సురక్షిత వాతావరణంలో ప్రతి ఒక్కరూ సౌభాగ్యానికి నోచుకునే సమ్మిశ్రితమైన ఆర్థిక వృద్ధిపై దేశం అప్పటికి దృష్టి పెట్టివుంటుంది. మౌలిక భావనలపై మదుపు చేయడం ద్వారా, వ్యవస్థాపకతను ఆర్థిక వృద్ధి నమూనాగా చేయడం ద్వారా భారతదేశం తన పౌరులందరికీ ఉన్నత జీవితానికి హామీ ఇస్తుంది. టెక్నాలజీతో కూడిన పరిశోధన, సృజనాత్మకతలు పెను గంతుతో కూడిన ఆర్థిక వృద్ధికి ఉత్ప్రేరకాలుగా పనిచేస్తాయి. దీనివల్ల 2047 నాటికి భారత్ ప్రపంచంలోని మూడు పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలబడటమే కాదు, అభివృద్ధి చెందిన దేశపు హోదాకు దగ్గరవుతుంది. కేంద్ర ప్రభుత్వం తన 'విజన్ ఇండియా 2047' లక్ష్యసాధన కోసం పరిశోధన, సృజనాత్మకత, టెక్నాలజీలను ప్రధాన చోదక శక్తులుగా గుర్తించింది. ఈ రంగాల్లో భారీ పెట్టుబడులు పెడుతోంది. ఈ లెక్కన 2047 నాటికి భారత్ ఒక విజ్ఞాన ఆర్థిక వ్యవస్థగా మారు తుంది. స్థానికంగా ఆలోచిస్తూ, విస్తారంగా ప్రపంచవ్యాప్తంగా ప్రభావం కలిగించే స్టార్టప్, వ్యాపార సంస్థలను ప్రోత్సహిస్తుంది. చిన్న, మధ్య స్థాయి కంపెనీల నుంచి భారీ పారిశ్రామిక కార్య కలాపాలవైపు ఎదిగేలా 'టెక్నోప్రెన్యూర్ల'ను ప్రోత్సహించడం ద్వారా ప్రపంచ మార్కెట్లకు భారత సృజనాత్మక భావనలను తీసుకుపోయే అవకాశా లను సృష్టించగలుగుతుంది. 2047 నాటికి గ్లోబల్ ఇన్నో వేషన్ ఇండెక్స్‌లో టాప్ 20 దేశాల్లో భారత్‌ను ఒకటిగా నిలబెట్టే లక్ష్యాన్ని మనం పెట్టుకోవాలి.సరసమైన ధరలకు లభించే ఇంటర్నెట్‌తో కూడిన డిజిటల్, డేటా మద్దతు కలిగిన సృజనాత్మక ఆలోచనలు భవిష్యత్తులో వేగంగా ఎదిగే డిజటల్ ఆర్థిక వ్యవస్థను నిర్మించడంలో తోడ్పడతాయి. భారత్ దేశా నికి ఉన్న శాస్త్రీయ ప్రతిభ ద్వారా ఆరోగ్యరంగంలో ఉత్పాదకతను, నాణ్యతను ప్రోత్సహించగలదు. ఆ విధంగా సరసమైన ధరలకు ఆరోగ్య సేవలను అందించడం, ముందస్తు వ్యాధి నివారక విధానాలను అమలు చేయడం సాధ్యపడటమే కాకుండా, సమగ్ర ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థకు నిజమైన విలువను తీసుకొస్తుంది. అందరికీ అందుబాటులో ఉండే, వ్యవస్థీకృతంగా, జవాబుదారీ తనంతో ఉండే, సరసమైన ధరలతో, స్వావలంబనతో కూడిన జాతీయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను నిర్మించడంలో ఇది తోడ్పడుతుంది. భారత్‌లో ఆరోగ్య సంరక్షణ రంగాన్ని డిజిటల్ పరివర్తనవైపు తీసుకెళ్లే క్షేత్రస్థాయి కార్యాచరణకు ఇప్పటికే పునాది పడింది. ఆరోగ్య సంరక్షణకు సంబంధించి క్రమబద్ధీకరణలను మరింత సరళం చేస్తూ కేంద్రప్రభుత్వం తెచ్చిన సంస్కరణలను మనం అభినందించాలి. అదే సమయంలో, మహమ్మారి వినియోగదారుల ప్రవర్తనలో మార్పులు తీసుకొచ్చింది. డాక్టర్లను 'టెక్ సావీ'లుగా మార్చడమే కాదు, యూజర్ ఫ్రెండ్లీ డిజిటల్ సొల్యూషన్లపై ఆరోగ్య సంరక్షణ రంగం మరిన్ని పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించింది. ఈ పరిణామాలన్నీ తక్కువ వ్యయంతో కూడిన, టెక్నాలజీ ఆధారిత సృజనాత్మక ఆవిష్కరణలను సరసమైన ధరలకు అందించే ఒక ఫలప్రదమైన వాతావరణాన్ని కల్పించాయి. ఆరోగ్య సంరక్షణ రంగంలో డిజిటల్ చొరబాటుకు సంబంధిం చిన పూర్తి ప్రయోజనాలను అందించేందుకు భారత్ విధానాల రూప కల్పననూ, నిధులనూ ఒక సమన్వయంతో అమలు చేయవలసిన అవసరం ఉంది. 2025 నాటికి దేశ స్థూల జాతీయోత్పత్తిలో 2.5 శాతాన్ని ఆరోగ్య సంరక్షణ రంగంపై వెచ్చించేలా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రామాణీకరించబడిన, నాణ్యమైన సార్వత్రిక ఆరోగ్య సంరక్షణను నిజంగా అందించడానికి 2047 సంవత్సానికి మన జీడీపీలో ఆరోగ్య సంరక్షణ వ్యయాన్ని 5 శాతం పెంచేందుకు భారత్ తప్పకుండా సన్నద్ధం కావాలి. ఫార్మా రంగంలో 500 బిలియన్ డాలర్ల వాణిజ్యాన్ని సాధించే రోడ్ మ్యాప్‌లో అధునాతన పరిశోధన, సృజనాత్మకతలను స్వీక రించడం, గ్లోబల్ స్థాయి ఆపరేషన్లను నిర్వహించడం, నాణ్యమైన క్రమబద్ధీకరణ వ్యవస్థను రూపొందించడం ఉంటాయి. పరిశోధనతో సంబంధ ప్రోత్సాహకాలు ఫార్మారంగంలో పరిశోధన, అభివృద్ధిపై పెట్టుబడులను పెంచుతాయి. అలాగే మరింత మెరుగైన పరిశ్రమ? అకెడమిక్ భాగస్వామ్యాలను పెంచుతాయి. 2047 నాటికి అంతర్జాతీయ ఆర్థిక శక్తిగా మారడానికి, భారత దేశం తన మహిళా శక్తికి సాధికారత కల్పించాలి. ఒక దేశంగా ఆర్థిక ప్రధాన స్రవంతిలో మహిళలకు అవకాశాలను కల్పించడమే కాకుండా, ఉత్పాదక కృషిలో స్వేచ్ఛగా పనిచేసే వీలు కల్పించాలి. వేతనం లేని శ్రమ శృంఖలాల నుంచి వారిని విముక్తి చేయాల్సి ఉంది. భారతదేశ నియత కార్మిక శక్తిలో మహిళల భాగస్వామ్యం ప్రస్తుతం 24 శాతంగా మాత్రమే ఉంటోంది. అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోలిస్తే ఇది అత్యంత తక్కువ శాతంగానే చెప్పాలి. అనియత రంగంలో పనిచేస్తున్న భారత మహిళల్లో చాలా మందికి సామాజిక రక్షణ తక్కువ. పైగా వేతనాలు కూడా తక్కువగా ఉంటు న్నాయి. మహిళలను నియత ఆర్థిక వ్యవస్థలోకి పురుషుల భాగ స్వామ్యంతో సమానంగా తీసుకురాగలిగితే, 2025 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ మరో 60 శాతం వృద్ధి చెందగలదని అంచనా. అంటే ఆర్థిక వ్యవస్థకు 2.9 ట్రిలియన్ డాలర్ల ఆదాయం జమవుతుంది. రెండంకెల వృద్ధిని సాధించాలంటే, మన 'టాలెంట్ పూల్'లో సగ భాగంగా ఉన్న మహిళల శక్తిని విస్మరించలేము. విద్య, ఆరోగ్యం, ఆర్థిక భద్రత, ప్రాథమిక హక్కుల వంటి అంశాల్లో మహిళా కేంద్రక కార్యక్రమాలను చేపట్టాలి. 2047 నాటికి నియత రంగంలో 50 శాతం మహిళా భాగస్వామ్యాన్ని తప్పక పెంచాల్సి ఉంటుంది.

# హెల్త్ వర్శిటీ పేరు మార్పు పైరగడ

విజయవాడ, సెప్టెంబర్ 21 ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడంపై రాజకీయంగా ఏపీలో రగడ ప్రారంభమయింది. రాజకీయంగా ప్రతి ఒక్కరూ ఈ నిర్ణయాన్ని విభేదిస్తున్నారు. అధికార భాషా సంఘం ఛైర్మన్ పదవికి యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ రాజీనామా చేశారు. వల్లభనేని వంశీ సయితం పేరు మార్పుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు ను మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందన్న ప్రశ్న సహజంగానే అందరికీ కలుగుతుంది. జగన్ తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయంగా వివాదంగా మారింది. దేశంలోనే మొదటి వైద్య విశ్వవిద్యాలయంగా పేరు గడించింది. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఎన్టీఆర్ పేరుతో జిల్లాను పెట్టి ఉండవచ్చు కాక. ఎన్టీఆర్ ను ఏనాడు విమర్శించకపోయి ఉండవచ్చు గాక. మనసులో కల్మషం లేకపోయి ఉండవచ్చు. ఎన్టీఆర్ పట్ల ఆయన గౌరవభావం ఇప్పటి వరకూ ప్రదర్శిస్తూ ఉండిఉండవచ్చు గాక. కానీ హెల్త్ యూనివర్సిటీకి పేరు మార్చడంపై అభ్యంతరాలు మాత్రం అధికంగానే వ్యక్తమవుతున్నాయి. సొంత పార్టీలోనే ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించే వారు అనేక మంది ఉండొచ్చు. కానీ వారు బయటకు చెప్పలేని పరిస్థితి. పేరు మార్చడానికి ఇక్కడ చంద్రబాబు కారణం కాకూడదు. ఆయన ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచి ఉండవచ్చు. కాదనలేం కాని.. ఎన్టీఆర్ పేరు మార్చడం మాత్రం నిజంగా అభ్యంతరకరమే. జగన్ పేరు మార్చడంపై తనను తాను సమర్థించుకోవచ్చు. వైఎస్ స్వతహాగా డాక్టర్ అని, ఆరోగ్యరంగంలో సంస్కరణలు తెచ్చారు కాబట్టి పేరు మార్చానని చెప్పుకోవచ్చు. కానీ 36 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ ఆ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. అప్పటి వరకూ లేని ఆలోచనను ఆయన చేశారు. వైద్యకళాశాలలన్నింటినీ ఒకే గొడుగుకిందకు తెస్తూ యూనివర్సిటీని తెచ్చిన ఎన్టీఆర్ పేరు ఆ యూనివర్సిటీకి ఆమోదయోగ్యం. డాక్టరయినంత మాత్రం ఆరోగ్య యూనివర్సిటీకి, పైలట్ అయినంత మాత్రాన విమానాశ్రయానికి పేరు పెట్టే సంప్రదాయం లేదన్నది జగన్ గుర్తుంచుకోవాలి. జగన్ తాను చేసుకునే సమర్థన ఎవరినీ మెప్పించదు. ఎవరినీ ఒప్పించదు. వైఎస్ఆర్ పై ప్రేమ ఉండటంలో తప్పు లేదు. ఆయనకు గుర్తుగా వేరే చోట పేరు పెట్టుకోవచ్చు. అందుకు ఎవరికీ అభ్యంతరం ఉండదు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఉన్న పేరును ఒక యూనివర్సిటీకి తొలగించడంపై ఖచ్చితంగా అభ్యంతరాలు వ్యక్తమవుతాయి. అధికారం, అసెంబ్లీలో సంఖ్యాబలంతో పేరు మార్చుకోవచ్చు. కానీ అది ఆ యూనివర్సిటీ పేపర్లకే పరిమితమవుతుంది. ఉత్తర్వులలో కనపడుతుంది. కానీ నానుడి, జనం దృష్టిలో మాత్రం ఎల్లప్పుడూ అది ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగానే ఉండి పోతుందన్నది కాదనలేని వాస్తవం. జగన్ సర్కార్ ఇది గుర్తెరిగి నడచుకుంటే మంచిదన్న సూచనలు వెలువడుతున్నాయి. ఇప్పుడు అధికారంలో ఉన్నామని పేరు మార్చారు. రేపు మరొకరు అధికారంలోకి వస్తే ప్రతి పథకానికి పేరు మారుస్తారు. ఆ సంప్రదాయం ఎవరికీ మంచిది కాదు. ఇక వేరే పనులు లేనట్లు ఈ పేర్ల మార్పు గొడవ రాష్ట్రానికి ఆమోదయోగ్యం కాదు.జగన్ ఎంత చెప్పినాఎన్టీఆర్ అంటే తమకు గౌరవం ఉందని ఏపీ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. చంద్రబాబు కంటే తాను ఎక్కువగా ఎన్టీఆర్ గౌరవిస్తామని చెప్పారు. తాను ఇంతవరకూ ఎన్టీఆర్ ను అగౌరవపర్చలేదన్నారు. వైసీపీ నందమూరి తారక రామారావు పేరు పలికితే చంద్రబాబుకు నచ్చదని, చంద్రబాబు ఆ పేరు పలికితే పైనున్న ఎన్టీఆర్ కు నచ్చదని జగన్ అన్నారు. ఎన్టీఆర్ నటుడిగా, రాజకీయ నేతగా అందరి మన్ననలను అందుకున్నారన్నారు. చంద్రబాబు వెన్నుపోటు పొడవకుండా ఉండి ఉంటే ఎన్టీఆర్ చాలా రోజులు బతికి ఉండేవారని జగన్ అన్నారు. రెండో సారి ముఖ్యమంత్రిగా పూర్తి కాలం ఉండేవారన్నారు. వైసీపీతో ఎన్టీఆర్ కు వైరుధ్యం లేకపోయినా, వైఎస్ కు ఆయన ప్రత్యర్థిగా ఉన్నా తాను ఎప్పుడూ ఎన్టీఆర్ ను కించపర్చలేదన్నారు. ఆయన పేరిట జిల్లాకు పెట్టడం జరిగిందన్నారు. 2019 ఎన్నికలకు ముందు మళ్లీ అధికారంలోకి వస్తే ఆరోగ్యశ్రీకి ఎన్టీఆర్ పేరు మారుస్తారని చెప్పారన్నారు. ఎన్టీఆర్ మరణానికి కారకులైన వారు నేడు ఆయన కోసం నినాదాలు చేయడం దారుణమన్నారు. కేంద్రంలో చక్రం తిప్పానని చెప్పుకుని తిరిగే చంద్రబాబు ఎన్టీఆర్ కు భారతరత్న ఎందుకు ఇప్పించలేదని జగన్ ప్రశ్నించారు. ఎన్టీఆర్ పేరు చంద్రబాబుకు ఎన్నికలప్పుడే గుర్తుకొస్తుందన్నారు. ఎన్టీఆర్ చంద్రబాబుకు తన కుమార్తెను గిఫ్ట్ గా ఇస్తే చంద్రబాబు రిటర్న్ గిఫ్ట్ గా వెన్నుపోటు పొడిచారన్నారు. ఆరోగ్య పథకాల సృష్టికర్త... రాజకీయాల్లో సిన్సియారిటీ కరువయిందన్నారు. హెల్త్ వర్సిటీ పేరు మార్చడానికి చాలా ఆలోచించామని తెలిపారు. వైఎస్సార్ స్వతహాగా డాక్టర్ అని, వివిధ ఆరోగ్య పథకాల సృష్టికర్త వైఎస్సార్ అని అన్నారు. పేదరికంలో ఉండే కష్టాలు తెలిసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ప్రాణాల విలువ ఆయనకు తెలుసునని అన్నారు. ఆరోగ్య రంగంలో సంస్కరణలు తెచ్చారన్నారు. ఖరీదైన కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందుబాటులో తెచ్చిన మానవతావాది అని అన్నారు. ప్రభుత్వరంగంలో 11 మెడికల్ కళాశాలలు ఉంటే వైఎస్ మూడు కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. ఇప్పుడు 17 మెడికల్ కళాశాలలను పెడుతున్నామని జగన్ తెలిపారు. 28 ప్రభుత్వ రంగంలో మెడికల్ కళాశాలలో ఏర్పాటయితే ఆ పేరు ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించారు.టీడీపీ హయాంలో ఒక్కటంటే ఒక్క మెడికల్ కళాశాల ఎందుకు పెట్టలేదని జగన్ నిలదీశారు. ఎన్టీఆర్ ను గౌరవించే విషయంలో మనసులో కల్మషం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మించిన వాటికి ఆయన పేరు పెట్టమని కడితే ఖచ్చితంగా సానుకూలంగా స్పందిస్తామని తెలిపారు. క్రెడిట్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి రావాలన్నారు. వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నామని తెలిపారు. అందుకే పేరు మార్చాల్సి వచ్చిందని జగన్ అసెంబ్లీలో తెలిపారు.

# చంద్రబాబు శపథం

### మంచి కన్నా చెడే ఎక్కువ

విజయవాడ, సెప్టెంబర్ 22,చంద్రబాబు తప్పు చేశారు. అవును.. ఆయన రెండేళ్ల ముందే శాసనసభకు రానని శపథం చేశారు. దీనివల్ల ప్రజల్లో చంద్రబాబుకు ఏ మేర సింపతీ వచ్చిందో తెలియదు కాని, నష్టం మాత్రం తీవ్రంగానే జరిగింది. సభలో బలంగా వినిపించే అవకాశాన్ని ఆయన కోల్పోయినట్లయింది. ప్రతిపక్ష నేతగా చంద్రబాబు ఉంటే ఆయనకు ప్రతి అంశంపై మాట్లాడే అవకాశం లభించేది. ఆయన ఆ అవకాశాన్ని జారవిడుచుకున్నారని పార్టీ వర్గాలే అంగీకరిస్తున్నాయి. అసెంబ్లీలో లేని చంద్రబాబు గైర్హాజరు ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని చెబుతున్నారు. చంద్రబాబు నలభై ఏళ్ల రాజకీయ అనుభవమున్న నేత. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పదమూడేళ్లు ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. ఆయన అన్ని అంశాలపై అవగాహన ఉంది. అసెంబ్లీలో జరిగే స్వల్ప కాలిక చర్చల్లో ప్రతి అంశంపై ఆయన అనర్గళంగా మాట్లాడగలరు. తన అనుభవాన్ని జోడించి పాలకపక్షాన్ని ఇరుకున పెట్టే అవకాశముంది. ఆ అవకాశాన్ని చంద్రబాబు చేజేతులా చేజార్చుకున్నారు. తన భార్యను అవమానించిన సభలో తాను అడుగు పెట్టనని, తిరిగి సీఎం అయిన తర్వాతనే శాసనసభకు వస్తారని చెప్పి వెళ్లిపోయారు. శాసనసభలో తెలుగుదేశం పార్టీ సభ్యుల సంఖ్య తక్కువగా ఉంది. మాట్లాడగలిగే సభ్యులు ఒకరిద్దరు మినహా లేరు. వారిలో కూడా కొన్ని సబ్జెక్టులకే కొందరు పరిమితమవుతారు. సహజంగానే టీడీపీ సభ్యులు మాట్లాడుతున్నప్పుడు అధికార సభ్యులు అడ్డుతగులుతుంటారు. వారిని సంయమనం కోల్పోయేలా చేస్తారు. సమయం వృధా అవుతుంది. వారికిచ్చిన సమయం మించిపోతుంది. ఇది పాలకపక్షానికి అడ్వాంటేజీగా మారుతుంది. అదే చంద్రబాబు ఉంటే ఆయన ప్రసంగానికి మధ్యలో అధికార పార్టీ సభ్యులు అడ్డుతగిలినా తాను చెప్పదలచుకుంది చెప్పేంత వరకూ వదలరు. స్పీకర్ స్థానంలో ఉన్న వారు సయితం ప్రతిపక్ష నేత కావడంతో కొంత ఎక్కువ సమయమే కేటాయిస్తారు. ప్రభుత్వ వైఫల్యాలతో పాటు తాము అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశామో కనీసం చెప్పుకునే పరిస్థితి ఉండేది. కానీ నాలుగు రోజుల నుంచి కొనసాగుతున్న సభలో టీడీపీ సభ్యులు నినాదాలు మినహా మరేమీ చేయలేకపోతున్నారు. ఇచ్చిన అవకాశాలను కూడా సద్వినియోగం చేసుకోలేక పోతున్నారు. ఫలితంగా స్పీకర్ పోడియం వద్ద నిలుచుని నిరసన వ్యక్తం చేయాల్సి వస్తుంది. చివరకు సస్పెండ్ కు గురవుతున్నారు. కానీ చంద్రబాబు సభలో ఉండి సస్పెండ్ అయితే అప్పుడు వచ్చే పబ్లిసిటీ వేరు. సింపతీ వేరు. వయసు, అనుభవం దృష్ట్యా ఆయనను సస్పెండ్ చేసేందుకు కూడా ప్రభుత్వం కొంత వెనకాడుతుంది. గతంలో జగన్ కూడా ఇదే శపథం చేసి బయటకు వెళ్లిపోయారు. కానీ అప్పుడు ఆయన ఒక్కడే కాదు. వైసీపీ సభ్యులందరూ వెళ్లిపోయారు. సభ ఏకపక్షంగా సాగడంతో అప్పుడు అధికారంలో ఉన్న టీడీపీకి మైలేజీ దక్కలేదు. కానీ ఇప్పుడు టీడీపీ సభ్యులు సభకు హాజరవుతున్నారు. ఆ పార్టీపై అధికార వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు విరుచుకుపడుతున్నారు. అయినా ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో టీడీపీ సభ్యులు చివరకు సస్పెండ్ అయ్యేందుకు నిరసన మార్గాన్ని ఎంచుకున్నారు. వర్షాకాల సమావేశాలు ఇప్పటి వరకూ నాలుగు రోజులు జరిగాయి. నాలుగు రోజులు టీడీపీ సభ్యులు సస్పెండ్ అయ్యారు. ఈరోజు చివరి రోజు. కానీ పార్టీకి అనుకున్న స్థాయిలో సానుభూతి రాలేదు. ఇంకా ఒకటిన్నరేళ్లలో అనేక సార్లు శాసనసభ సమావేశాలు జరగాల్సి ఉంది. అప్పుడూ ఇదే పరిస్థితి అని చెప్పక తప్పదు. మొత్తం మీద చంద్రబాబు సభకు రాకపోవడం ఆ పార్టీకి మైనస్ గా మారిందన్నది ఆ పార్టీ నేతలు అంగీకరిస్తున్న విషయం

# ఇంటి పోరు ఇంతింత కాదయా

విశాఖపట్టణం, సెప్టెంబర్ 21, అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గ వైసీపీలో అసమ్మతి ఆరున్నొక్కరాగం అందుకుంది. ఎమ్మెల్యే యూవీ రమణమూర్తిరాజుకు వ్యతిరేకంగా ద్వితీయశ్రేణి కుంపట్లు రాజేస్తోంది. ఏ పార్టీలో ఉన్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం, నాయకత్వంపై పెత్తనం చెలాయించడం ఎమ్మెల్యే అలవాటు. ఈ అధిపత్య ధోరణే రమణమూర్తిరాజుకు రివర్స్ కొడుతోందట. ఆయన ఇమేజ్ మసకబారుతోందనే చర్చ నడుస్తోంది. కొద్ది రోజుల క్రితం అచ్యుతాపురం మండలస్థాయి నాయకత్వం ఎమ్మెల్యేపై తిరుగుబాటు చేసింది. నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు, అక్రమ క్వారీలు, ఇసుక తవ్వకాలపై విచారణ జరిపించాలని కలెక్టర్‌కు ఫిర్యాదులు అందుతున్నాయి. విచారణ ప్రారంభమైందని భోగట్టా. వీటిని ధీటుగా ఎదుర్కోవాలని ఎమ్మెల్యే భావించడంతో రాద్ధాంతం రసకందాయంలో పడింది.సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి దృష్టికి యలమంచిలి రగడ వెళ్లడంతో ఇరువర్గాలను పిలిచి సున్నితంగానే హెచ్చరించారట. మరోసారి రిపీట్ అవ్వకుండా చూసుకోవాలని ఎమ్మెల్యేకు కాస్త గట్టిగానే చెప్పినట్టు సమాచారం. దీంతో ఆయన ఓ అడుగు వెనక్కి తగ్గినట్టే కనిపించారు. అయితే.. పార్టీకి నష్టం జరగకుండా రాజుగారి యవ్వారం అటో ఇటో తేల్చుకోవాలనే పట్టుదల ద్వితీయ శ్రేణిలో బలంగా కనిపిస్తోందట. గడపగడపకు వెళుతున్న ఎమ్మెల్యేకు సొంత పార్టీ నుంచే వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఇటీవల అచ్యుతాపురం మండలం కొండకర్ల గ్రామంలో పర్యటించిన రమణమూర్తిరాజును స్థానిక నాయకత్వం నిలదీసింది. మొదటి నుంచి వైసీపీ జెండా మోసిన వారిని కాదని.. ఇటీవల వచ్చిన వారికి ఎలా ప్రాధాన్యం ఇస్తారని ప్రశ్నించారు.ఎమ్మెల్యే ఆధిపత్య ధోరణి వల్ల జిల్లా పార్టీ నాయకత్వం యలమంచిలి వైపు కన్నెత్తి చూడటం లేదట. ఆ మధ్య నియోజకవర్గానికి చెందిన కొందరు పార్టీ నాయకులు మంత్రులు అమర్నాథ్‌తోపాటు బూడి ముత్యాలనాయుడిని కలిసి మాట్లాడారు. దానిని ఎమ్మెల్యే పాయింట్ అవుట్ చేశారట. తనను కాదని అక్కడకు ఎలా వెళ్తారని రమణమూర్తిరాజు కస్సుమనడంతో యలమంచిలి వైసీపీలో ముసలం ముదిరినట్టు టాక్. అలాగే ఎమ్మెల్యే ఆహ్వానించినా.. మంత్రులు, పార్టీ ముఖ్య నాయకులు యలమంచిలి రావడం లేదనే వాదన ఉంది. ఈ నెల మొదట్లో భారీ మంచినీటి పథకానికి శంకుస్థాపన జరిగింది. ఆహ్వాన పత్రికలో మున్సిపల్ మంత్రి, ఇంఛార్జ్ మంత్రితోపాటు జిల్లాకు చెందిన మంత్రుల పేర్లు ఉన్నాయి. కానీ.. ఎంపీ సత్యవతి తప్ప మిగతావారు ఎవరూ ఆ కార్యక్రమానికి రాలేదు. యలమంచిలి వైసీపీలో ఉన్న అంతర్గత రాజకీయాలను దృష్టిలో పెట్టుకునే మంత్రులు లైట్ తీసుకున్నారని అభిప్రాయ పడుతున్నారు.వాస్తవంగా ఈ పరిణామాలు ఏవీ ఎమ్మెల్యే రమణమూర్తిరాజు ఎప్పుడూ ఊహించి కూడా ఉండరు. ప్రస్తుతం మళ్లీ వైసీపీ అధికారంలోకి రావాలంటే.. యలమంచిలిలో ఎమ్మెల్యే అభ్యర్థి మారిపోవాలనే నినాదం వినిపిస్తోంది. ఇప్పుడంతా సర్వేల కాలం. ఎక్కడ తేడా వచ్చినా మొదటికే మోసం తప్పదు. నియోజకవర్గాల వారీగా సీఎం జగన్ ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తున్నారు. నియోజకవర్గ వైసీపీలో రగడ కూడా అధినేత నజర్‌లో ఉంటుందని.. అభ్యర్థి ఎంపికలో అవి కీలకంగా మారతాయని కేడర్ లెక్కలేస్తోందట. మరి.. వచ్చే ఎన్నికల నాటికి ఈ రీసౌండ్ ఏ స్థాయిలో పెరుగుతుందో.. పార్టీ ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# నీ పెతాపమా... నా పెతాపమా

### సవాళ్లు విసురుకుంటున్న నేతలు

అనంతపురం, సెప్టెంబర్ 22, నీ పెతాపమో.. నా పెతాపమో చూసుకుందాం' అని ఓ రేంజ్‌లో సవాళ్లు వినిపిస్తున్నాయి. సమస్య ఏదైనా కొత్తగా మాటల తూటాలు పేల్చుకుంటూ పాత అంశాలను తవ్వుకుంటున్నారు రాజకీయ ప్రత్యర్థులు.ఎక్కడైనా ఏదన్న సమస్య, ఇబ్బంది వస్తే రాజకీయ నేతల మధ్య రగడ కామన్. శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడులో మాత్రం అలాంటివి ఏవీ అవసరం లేదు. దశాబ్దన్నర కాలంగా ఈ ప్రాంతంలో పరిటాల కుటుంబం.. తోపుదుర్తి ఫ్యామిలీ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. నియోజకవర్గంలో రాజకీయ వేడి పుట్టిస్తున్నారు నాయకులు. గత మూడు ఎన్నికల్లో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కుటుంబంపై పరిటాల ఫ్యామిలీ పైచెయ్యి సాధిస్తే.. 2019లో మాత్రం సీన్ రివర్స్. మూడేళ్లుగా రెండు వర్గాల మధ్య విమర్శల కంటే.. సవాళ్లు.. వార్నింగ్‌లే ఎక్కువగా కనిపిస్తున్నాయి.. వినిపిస్తున్నాయి.పరిటాల కుటుంబం పేరు ఎత్తితే చాలు.. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి అస్సలు ఊరుకోవడం లేదు. కొత్త అంశాలను? పాత విషయాలను తవ్విపోస్తూ ఆరోపణలు చేస్తున్నారు. పరిటాల ఫ్యామిలీ ఆస్తులపై ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలే ఎక్కువగా ఉంటున్నాయి. ప్రకాష్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి కూడా. ప్రభుత్వం మీకు భద్రత కల్పిస్తోందని.. మేము కాపాడుకుంటున్న ప్రాణాలు మీవని ప్రకాష్‌రెడ్డి చేసిన కామెంట్స్ ప్రత్యర్థి శిబిరాన్ని అట్టుడికించాయి. అక్కడితో ఆగకుండా గన్‌మెన్ లేకుండా మీరు గడప కూడా దాటి బయటకు రాలేరని వ్యంగ్యాస్త్రాలు సంధించారు ఎమ్మెల్యే.ఎమ్మెల్యే కామెంట్స్ ప్రత్యర్థి శిబిరానికి మరింత మంటెక్కించాయి. పరిటాల శ్రీరామ్ పదునైన విమర్శలే కాదు.. తనదైన శైలిలో వార్నింగ్ ఇచ్చారు కూడా. ఫ్యాక్షనిజానికి ఆజ్యం పోసిందే మీ నాయన.. మీ అన్నదమ్ములని ఎదురు దాడి శ్రీరామ్ ఎదురుదాడి చేశారు. ఎన్నికలకు ముందు ఇంటిని అమ్ముకునే స్థాయి నుంచి ప్రస్తుతం కోట్ల రూపాయాలు ఎలా వచ్చాయో ప్రజలకు తెలుసని.. దొంగ ఓట్లతో ఎన్నికల్లో గెలిచారని ఆరోపించారు శ్రీరామ్. అంతేకాదు.. పరిటాల కుటుంబం చరిత్ర చెప్పాలంటే రోజులు సరిపోవని కవ్వించారు. గన్‌మెన్ లేకుండా బయటకు రావడానికి తాము సిద్ధమని.. మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు పరిటాల శ్రీరామ్.రాప్తాడులో మూడేళ్లుగా రెండు వర్గాల మధ్య ఈ తరహా మాటల యుద్ధం కనిపిస్తున్నా.. ఇప్పుడు మాత్రం మరింత పదును తేలుతున్నాయి. రాష్ట్రంలో రాజకీయ వాతావరణానికి అనుగుణంగా ప్రజల అటెన్షన్ కోసం ప్రయత్నిస్తున్నారో ఏమో.. తగ్గేదే లేదన్నట్టుగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, టీడీపీ నేత పరిటాల శ్రీరామ్ కామెంట్స్ ఉంటున్నాయి. రేపోమాపో ఎన్నికలన్నట్టుగా మాటలు దూసేస్తున్నారు. అందుకే ఎన్నికల నాటికి ఈ వేడి ఇంకెంత సెగలు రేపుతుందో చూడాలి

# గోదావరి జిల్లాల్లో జనసేన ఎఫెక్ట్

### టీడీపీకి భారీ గండి

ఏలూరు, సెప్టెంబర్ 22, పవన్ కల్యాణ్‌ని కలుపుకోకపోతే..ఖచ్చితంగా టీడీపీకి నెక్ట్ ఎన్నికల్లో చిక్కులు తప్పవని విశ్లేషణలు వస్తున్న విషయం తెలిసిందే. గత ఎన్నికల్లోనే జనసేన వల్ల టీడీపీకి చాలా నష్టం జరిగింది. చాలా నియోజకవర్గాల్లో జనసేన ఓట్లు చీల్చడం వల్ల టీడీపీ ఓటమి పాలైంది..అలాగే వైసీపీ అదిరిపోయే విజయాలు అందుకుంది. ఇక ఇదే సీన్ నెక్ట్ ఎన్నికల్లో రిపీట్ అయితే..మళ్ళీ వైసీపీదే అధికారమని ప్రచారం నడుస్తోంది.దీంతో పవన్‌ని కలుపుకోవాలని చంద్రబాబు కూడా గట్టిగానే ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అటు జనసేన కూడా సత్తా చాటాలంటే టీడీపీతో పొత్తు తప్పనిసరి. లేదంటే రెండు పార్టీలకు భారీగా నష్టం జరిగేలా ఉంది. ముఖ్యంగా టీడీపీకి పెద్ద దెబ్బ. అలా జనసేన వల్ల టీడీపీకి భారీ నష్టం జరిగే జిల్లాల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కూడా ఒకటి. గత ఎన్నికల్లోనే ఇక్కడ జనసేన ఓట్లు చీల్చడం వల్ల టీడీపీ కేవలం 2 సీట్లు గెలుచుకుంది. వైసీపీ 13 సీట్లు గెలుచుకుంది.ఈ సారి కూడా విడిగా పోటీ చేస్తే టీడీపీకే దెబ్బ..పశ్చిమ గోదావరిలో జనసేన ప్రభావం ఎక్కువగా ఉంది. 15 సీట్లకు గాని 10 సీట్లలో జనసేన గెలుపోటములని ప్రభావితం చేయగలదని తాజా సర్వేల్లో వెల్లడవుతుంది. పాలకొల్లు, భీమవరం,తాడేపల్లిగూడెం, నర్సాపురం, తణుకు, ఏలూరు, ఆచంట, ఉంగుటూరు, నిడదవోలు, ఉండి, కొవ్వూరు స్థానాల్లో జనసేన ప్రభావం ఉందని తేలింది.

# వైసీపీలో సిట్టింగ్ లకు టెస్ట్

విజయవాడ, సెప్టెంబర్ 22, జకీయాల్లో డేరింగ్ అండ్ డ్యాషింగ్ నిర్ణయాలు తీసుకునే నాయకుడు జగన్..ఎప్పుడు ఎలాంటి పరిస్థితుల్లోనైనా డేరింగ్ గా రాజకీయం చేస్తారు. అదే ఆయనకు అతి పెద్ద ప్లస్ పాయింట్. ఇలా డేరింగ్ పాలిటిక్స్ చేసే జగన్..నెక్ట్ ఎన్నికల్లో మళ్ళీ గెలవడం కోసం..అదే తరహాలో ముందుకెళ్లనున్నారు. పార్టీ గెలుపు కోసం సొంత పార్టీ నేతలకు చెక్ పెట్టడానికి కూడా జగన్ వెనుకాడరు.ఇప్పటికే సొంత పార్టీ ఎమ్మెల్యేలకు సరిగ్గా పనిచేయకపోతే సీటు ఇవ్వలేనని తేల్చి చెప్పేశారు. తనకు పార్టీ గెలుపు ముఖ్యమని దాని కోసం ఎలాంటి నిర్ణయమైన తీసుకుంటానని, ఎలాంటి వారికైనా సీటు ఇవ్వనని చెప్పేశారు. అంటే సరిగ్గా పనిచేయకపోతే ఎంతవరినైనా పక్కన పెట్టేస్తానని జగన్ చెప్పారు. ఇప్పుడు అదే దిశగా జగన్ పనిచేస్తున్నారు. ఇప్పటికే ఇటీవల వచ్చిన పార్టీ అంతర్గత సర్వేల్లో దాదాపు 50 మంది పైనే ఎమ్మెల్యేలు ప్రజా వ్యతిరేకత ఎదురుకుంటున్నారని, వీరికి మళ్ళీ సీటు ఇస్తే ఓడిపోవడం గ్యారెంటీ అని తేలినట్లు తెలిసింది.దీంతో వీరికి సీట్లు ఇవ్వకూడదని జగన్ నిర్ణయించుకున్నారని తెలుస్తోంది. మరో కొన్ని నెలలు చూసి అప్పటికి వారి పనితీరు మెరుగు పడకపోతే నిస్సందేహంగా పక్కన పెట్టేయాలని చూస్తున్నారు. ఇదే క్రమంలో పనితీరు బాగోని ఎమ్మెల్యేలు ఉన్నచోట అదనపు సమన్వయకర్తలని పెట్టాలని చూస్తున్నారు. కాకపోతే ఈ రూల్‌ని అన్నీ స్థానాలకు వర్తింపజేయాలని జగన్ చూస్తున్నారని కథనాలు వస్తున్నాయి.అంటే అన్నిచోట్ల ఎమ్మెల్యేలతో పాటు ఇంచార్జులు, అలాగే అదనపు సమన్వయకర్తలు ఉంటారని తెలుస్తోంది. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే..ఇప్పటినుంచి అందరూ కష్టపడాలి. కానీ చివరికి ఎవరు ఫస్ట్ ప్లేస్‌లో ఉంటారో..అలాగే ఎవరికి ప్రజా మద్దతు ఉందో వారికే సీటు ఇవ్వనున్నారు. అంటే ఎమ్మెల్యే, ఇంచార్జ్, అబ్జర్వర్..ఇలా ముగ్గురులో ఎవరు ఫస్ట్ ఉంటే వారికి సీటు అనే కాన్సెప్ట్ జగన్ పెట్టుకున్నారని తెలుస్తోంది.

# జనసేన సైలెంట్ వెనుక వ్యూహాం

విజయవాడ, సెప్టెంబర్ 22, కరవమంటే కప్పకు కోపం... విడవమంటే పాముకు కోపం అన్న చందంగా జనసేన పార్టీ పరిస్థితి తయారైంది. బీజేపీతో పొత్తును జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్వయంగా ప్రకటించారు. అటు బీజేపీ నాయకత్వం సైతం జనసేనతోనే పొత్తు ఉందని.. అది కొనసాగుతుందని కూడా చెప్తున్నది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోందని జనసేనలో కొందరు నేతలు ఆరోపిస్తున్నారు. పైకి జనసేనతో పొత్తు అంటూనే చాపకింద నీరులా వైసీపీతోనూ చెలిమి చేస్తున్నదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ వ్యతిరేక ఓటును చీల్చనివ్వను అని పదేపదే పవన్ కల్యాణ్ చెప్తున్నారు. అవసరమైతే టీడీపీతో కూడా పొత్తు పెట్టుకుని ఎన్నికల బరిలోకి వెళ్లేందుకు సైతం సిద్ధమేనంటూ పరోక్ష సంకేతాలు ఇస్తున్నారు. అయితే బీజేపీ చాటుగా వైసీపీతో స్నేహం చేయడంపై జనసైనికులు జీర్ణించుకోలేకపోతున్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీతో కలిసి బరిలోకి దిగితే జనసేనకు పెద్దగా ఒరిగేదేమీ లేదని ఆ పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఎటూ వచ్చి అది బీజేపీకే ప్లస్ అవుతుందని చెప్తున్నారు.జనసేన వల్ల బీజేపీకి ఓటు బ్యాంక్ పెరుగుతుందే తప్ప.. బీజేపీ వల్ల జనసేనకు సీట్లు పెరిగే అవకాశమే లేదని పార్టీలో కొందరు నేతలు చెప్తున్నారు. జనసైనికుల్లో అసంతృప్తిని తొలగించేందుకు పవన్ కల్యాణ్ అనేక ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. బీజేపీ జాతీయ నాయకత్వంతో తనకు మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయని, వైసీపీ వ్యతిరేక ఓటు చీలిపోకుండా ప్లాన్ చేస్తున్నామని త్వరలోనే బీజేపీ నాయకత్వం రూట్ మ్యాప్ ఇస్తుందని అది ఇస్తే ఇక వైసీపీకి దబిడి దిబిడే అని కూడా ప్రకటించేశారు. ఇంతలా కవర్ చేసుకుంటూ వస్తున్న బీజేపీ జాతీయ నాయకత్వంలో ఎలాంటి మార్పు రాకపోవడంతో ఏం చేయాలనే దానిపై సందిగ్ధంలో జనసేనాని ఉన్నట్లు పొలిటికల్ సర్కిల్‌లో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. బీజేపీతో పొత్తు నై అంటే వైసీపీ జనసైనికులను టార్గెట్ చేసి కేసుల్లో ఇరికించే అవకాశం ఉంది. దీంతో పవన్ కల్యాణ్ నై అని చెప్పలేకపోతున్నారట. మరోవైపు బీజేపీ నాయకత్వాన్ని పద్ధతి మార్చుకోండని హితవు పలికే పరిస్థితులు కనిపించడం లేదు. బీజేపీతో

### ఆచితూచి అడుగులు

చెలిమి అటు మింగలేక ఇటు కక్కలేక అన్న పరిస్థితికి చేరుకుంది. 2024 ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి పీఠం దక్కించుకోవాలి.. అవసరమైతే వైసీపీ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు టీడీపీతో కూడా అలయన్స్ పెట్టుకోవాలని కూడా జనసేన వ్యూహ రచన చేస్తున్నది. ఇవే ఎన్నికలను అటు బీజేపీ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో పాగా వేయాలని బీజేపీ కల. ఆ కల సాకారం అవ్వాలంటే అటు పవన్ కల్యాణ్ లేదా ఇటు సీఎం వైఎస్ జగన్ తోనే సాధ్యం అని భావిస్తోంది. రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నేతల్లో సీఎం జగన్, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు ముందు వరుసలో ఉంటారు. ఈ నేపథ్యంలో 2014 ఎన్నికల్లో జనసేనతో పొత్తు పెట్టుకుంది. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో చెలిమి కటీఫ్ అయ్యింది. 2019 ఎన్నికల్లో బీజేపీ మళ్లీ అధికారంలోకి రావడంతో పవన్ కల్యాణ్ బీజేపీతో పొత్తు పెట్టుకున్నారు. అప్పటి నుంచి ఇరు పార్టీల మధ్య పొత్తు కొనసాగుతుంది. గతంలో ఇరు పార్టీలు కలిసి ఉమ్మడిగా నిరసనలు చేపట్టేవి. కానీ ప్రస్తుతం పరిస్థితులు అలా లేవు. నారూటే సెపరేటు అన్నట్లుగా బీజేపీ.... తగ్గేదేలే అన్నట్లు జనసేన పార్టీ ఇరు పార్టీలు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. ఒంటరిగా పోరాటం చేస్తున్నాయి. ఇది ఒక విధంగా చెప్పాలంటే అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు.దేశవ్యాప్తంగా బీజేపీ బలంగా ఉన్నప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం బలహీనంగా ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో తమ హవా కొనసాగించాలని బీజేపీ వ్యూహరచన చేస్తోంది. ఇందులో భాగంగా ఆపరేషన్ ఏపీకి శ్రీకారం చుట్టింది. ఈ ఆపరేషన్ లో ప్రధానమైన వైసీపీ, జనసేన పార్టీలు చిక్కుకుపోగా పరోక్షంగా టీడీపీ సైతం ఎరకు చిక్కింది. రాష్ట్రంలో వైసీపీ అధికారంలో ఉండటం కేంద్రంతో సత్సంబంధాలు కలిగి ఉండాల్సిన పరిస్థితి. ఇకపోతే జనసేన, టీడీపీలకు రాష్ట్రంలో బేస్ ఉంది. జనాల్లో మంచి ఆదరణ సైతం ఉంది. ఇది గమనించిన బీజేపీ ఈ మూడు పార్టీలతో చెడుగుడు ఆడేస్తున్నది. ఈ పొలిటికల్ గేమ్‌లో అసలు విషయం ఏంటంటే నోటాకంటే తక్కువ ఓట్లు వచ్చిన బీజేపీ బలమైన మూడు ప్రాంతీయ పార్టీలను ఆడించడం. అధికారంలో ఉండటం వల్ల అటు వైసీపీకి, గతంలో మైత్రి వల్ల టీడీపీకి, ప్రస్తుతం పొత్తులో ఉన్న నేపథ్యంలో జనసేన ఈ మూడు పార్టీలు బీజేపీని వీడలేని పరిస్థితి.నిజానికి వీడకుండా ఉండేలా బీజేపీ వేసిన స్కెచ్‌లో ఈ మూడు పార్టీలు చిక్కుకున్నాయి. ఆ పద్మవ్యూహం ఏంటంటే జాతీయ స్థాయిలో యాంటీ మోడీ క్యాంప్ ఏర్పాటైంది. కేంద్రంలో మోడీకి వ్యతిరేకంగా కూటమి కట్టాలనే ప్రయత్నం జరుగుతున్నది. పొరుగున ఉన్న తెలంగాణ సీఎం కేసీఆర్ సైతం అందులో భాగస్వామి కావడం విశేషం. ఇలా దేశవ్యాప్తంగా మోడీకి వ్యతిరేకంగా జట్టుకడుతున్నా అటు జనసేన, టీడీపీ, వైసీపీలు మాత్రం కిమ్మనకుండా ఉన్నాయి. ఇందులో ఆయా పార్టీల సొంత అజెండాలు కూడా ఉన్నాయనుకోండి. రాష్ట్రంలో బీజేపీతో కలిసి 2024 ఎన్నికల్లో వైసీపీని ఓడించాలన్నది టీడీపీ ప్లాన్. అదే సమయంలో బీజేపీని వైసీపీకి దగ్గర కానియ్యకుండా చూడాలన్నదే మరో వ్యూహం.ఇకపోతే బీజేపీ, టీడీపీతో పొత్తు పెట్టుకుని సీఎం కుర్చీలో కూర్చోవాలని పవన్ వ్యూహం. ఇదిలా ఉంటే బీజేపీ, టీడీపీ అసలు కలవకూడదు అన్నది వైసీపీ ప్లాన్. ఇలా వీరు సొంత అజెండాలతో బీజేపీతో స్నేహ బంధం కొనసాగిస్తున్నారు. ఏ పార్టీ ఆలోచన ఎలా ఉన్నప్పటికీ.. బీజేపీ చెప్పింది చేస్తున్నారన్నది మాత్రం వాస్తవం. అందుకు నిదర్శనమే కేంద్రం ప్రవేశపెట్టే ప్రతీ బిల్లుకూ మద్దతు పలకడం. ఈ పరిణామాలన్నింటిని గమనిస్తే నాలుగు పార్టీల మధ్య అతి పెద్ద రాజకీయ దోబూచాట సాగుతోంది అన్నది వాస్తవం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలకు దాదాపు ఏడాదిన్నర టైం ఉంది. అయితే ఇప్పటి నుంచే రాష్ట్ర రాజకీయాల్లో అనేక మార్పులు చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. అంతేకాదు అధికార విపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. దీంతో రాజకీయం కాస్త రసవత్తరంగా మారింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో తమ పొత్తు వచ్చే ఎన్నికలకు కొనసాగుతుందని బీజేపీ తెగేసి చెప్తున్నది. అటు జనసేనాని సైతం బీజేపీ జాతీయ పెద్దలతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో వైసీపీని గద్దెదించేందుకు జాతీయ నాయకత్వం రూట్ మ్యాప్ కూడా ఇస్తాను అని హామీ ఇచ్చిందని బహిరంగ వేదికలపై కూడా పవన్ స్పష్టం చేశారు. బీజేపీ రూట్ మ్యాప్ ఎంత త్వరగా ఇస్తే పని అంత ఫాస్ట్‌గా మె?దలు పెడతానని కూడా ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే కాలంతో పాటు రాజకీయాల్లో కూడా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం ఏపీ రాజకీయాలను పరిశీలిస్తే బీజేపీతో జనసేన సఖ్యతగా లేదనే ప్రచారం జరుగుతుంది. అందుకు అనేక కారణాలు వినిపిస్తున్నాయి.భీమవరంలో అల్లూరి విగ్రహావిష్కరణకు జనసేనాని హాజరుకాకపోవడం ఒకటి అయితే.. తెలంగాణ రాష్ట్రంలో ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షాలు పలు దఫాలుగా పర్యటించిన సందర్భంలో ఏనాడూ పవన్ కల్యాణ్‌తో భేటీ కాకపోవడం మరోక అంశం. ఇదంతా ఒక ఎత్తైతే వైసీపీతో చెలిమి పెంచుకోవడం జనసేనకు మింగుడు పడని అంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే గతంలో పవన్ కల్యాణ్ పొత్తులపై బీజేపీ, టీడీపీలకు మూడూ ఆప్షన్లు ఇచ్చారు. అందులో ఒకటి సింగిల్‌గా జనసేన పోటీ చేయడం లేదా బీజేపీతో కలిసి పోటీ చేయడం, లేదా బీజేపీ, టీడీపీతో కలిసి పోటీ చేయడం. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను గమనిస్తే పవన్ కల్యాణ్ ఒంటరిగా పోటీ చేసినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదంటూ వార్తలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే మళ్లీ లాభపడేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయేనని పొలిటికల్ సర్కిల్‌లో ప్రచారం జరుగుతుంది. బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి ఒక కూటమిలా ఏర్పడి పోటీ చేస్తే వైసీపీ వ్యతిరేక ఓటు చీలదు. అలా కాకుండా ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తే 2019 ఎన్నికల ఫలితాలే రిపీట్ అయ్యే చాన్స్ లేకపోలేదని పొలిటికల్ సర్కిల్ టాక్.

# ఉత్తే హడావిడే..!

ఆలూరు మంత్రి జయరాం స్వగ్రామంలోని పేకాట శిబిరంపై దాడులంటూ పోలీసులు హైడ్రామా నడిపారు. చివరకు ఒక్క రూపాయి కూడా దొరకలేదంటూ వెనుదిరిగారు. వివరాలు ఇలా మంత్రి గుమ్మనూరు జయరాం స్వగ్రామమైన చిప్పగిరి మండలం, గుమ్మనూరులో పేకాట శిబిరంపై దాడులంటూ పోలీసులు ఆలూరు పోలీస్ స్టేషన్ వద్ద గంట గంటపాటు హడావుడి చేశారు. ఆదోని డిఎస్పి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఆదోని, మంత్రాలయం, కోసిగి, ఆలూరు సిఐలతో పాటు ఆరుగురు ఎస్సైలు స్పెషల్ పార్టీ పోలీసులు కానిస్టేబుళ్లు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. అయితే పేకాట క్లబ్బు నిర్వాహకులకు పోలీసుల దాడుల సమాచారం ముందుగానే తెలియడంతో పేకాట నిర్వహణ నిలిపివేశారు. పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా ఎక్కడ పేక ముక్కలు కానీ ఒక్క రూపాయి నగదు గాని దొరకలేదు. ఆ తర్వాత మంత్రి సమీప బంధువు చిప్పగిరి మండలం వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ ఇంట్లో పోలీసులు నామమత్రంగా తనిఖీలు చేసి వెళ్లిపోయారు. తాపీగా చిప్పగిరి పోలీస్ స్టేషన్లో భోజనం చేసి వెళ్తుండగా మీడియా ప్రతినిధులు ఆదోని డీఎస్పీ వినోద్ కుమార్ ను దాడుల గురించి అడిగారు. పేకాట జరుగుతుందనే సమాచారంతో వెళ్ళామని అక్కడ ఏమి లేదని అన్నారు.

# వ్యక్తిపై కానిస్టేబుల్ వీరంగం

ఆదోని డ్రంకెన్ డ్రైవ్ సోదాలు జరుపుతున్న సమయంలో ఓ వ్యక్తి తన వద్ద కాగితాలు లేవని చెప్పడంతో అతడిని ఓ కానిస్టేబుల్ చితకబాది వీరాంగం సృష్టించిన వీడియో పత్తికొండ ప్రాంతంలో సంచలనంగా మారింది. రెండు రోజుల క్రితం ఆదోని రహదారిలో డ్రండెన్ డ్రైవ్ సోదాలు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఓ వ్యక్తిని నిలిపారు. తను మద్యం తాగనని వాహనాల పేపర్లు ఇంటి వద్ద ఉన్నాయని కానిస్టేబుల్ కు సమాధానమిచ్చాడు. ఈ నేపథ్యంలో సదరు కానిస్టేబుల్ అతడిని నడిరోడ్డుపై చితకబాదాడు. ఈ దృశ్యాలు సమీపంలో ఉన్న సిసి ఫోటేజ్ లో రికార్డు అయ్యాయి ఆ వీడియో బయటకు రావడంతో సోషల్ మీడియా టీవీ చానల్స్ లలో వైరల్ అయ్యాయి. కాగా గతంలో బెంగళూరుకు వెళ్తున్న ఓ వ్యాపారిని బెదిరించి ఇద్దరు కానిస్టేబుళు డబ్బు దోచుకున్న కేసులో సదరు కానిస్టేబుల్ సస్పెండ్ అయ్యారు. తిరిగి పత్తికొండలో విధులు నిర్వరిస్తూ సీసీ ఫోటేజ్ ల ద్వారా వైరల్ అయ్యాడు. ఈ విషయంపై సీఐ మురళీమోహన్ ను వివరణ కోరగా వీధుల్లో భాగంగా ఈ సంఘటన జరిగి ఉండవచ్చునని వివరణ ఇచ్చారు.

# శాంతిభద్రతల పర్యవేక్షణలో రాజీ వద్దు డిఐజి

ఆత్మకూరు శాంతిభద్రతల పరివేక్షణలపై పోలీసులు రాజీ లేకుండా పని చేయాలని కర్నూల్ రేంజ్ డీఐజీ సెంథిల్ కుమార్, సూచించారు. ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ప్రాగణంలో నూతనంగా నిర్మించిన పోలీస్ గెస్ట్ హౌస్ ను ప్రారంభించారు .అనంతరం ఆయన ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను. త్వరితగతిన దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ప్రధాన కూడళ్లలో, షాపింగ్ మాల్స్ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా మహిళలపై జరుగుతున్న నేరాలపై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. నాటుసారా అక్రమ మద్యం అమ్మకాలను పూర్తిగా అరికట్టాలన్నారు. వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను సంబంధిత అధికారుల అనుమతుల మేరకు డిస్పోజెల్ చేయాలని. తెలిపారు గ్రామ వార్డు మహిళా పోలీసులతో సమీక్షించి గ్రామంలో శాంతిభద్రతలపై దృష్టి సారించాలన్నారు. డిఐజి తో పాటు ఎస్పీ రఘువీర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, విజయ భాస్కర్, సుధాకర్ రెడ్డి, ఎస్ఐలు కృష్ణమూర్తి ,హుస్సేన్ భాష ఉన్నారు.

# రెండేళ్ల తర్వాత మాడవీధుల్లో వాహనసేవలు

తిరుమల, సెప్టెంబర్ 22, తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తోంది తిరుమల తిరుపతి దేవస్థానం. ఈవేడుకలను కన్నుల పండుగగా జరిపేందుకు సన్నద్ధమవుతోంది. ఇప్పటికే టిటిడి అధికారులు అనేక సార్లు సమావేశమై వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తీసుకోవల్సిన చర్యలపై అన్ని విభాగాలకు దిశానిర్దేశం చేశారు. ఈనెల 27వ తేదీన బ్రహ్మోత్సవాలు ప్రారంభమై, అక్టోబర్ 5వ తేదీన చక్రస్నానంతో తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. బ్రహ్మోత్సవాల్లో అత్యంత కీలకమైన గరుడసేవ అక్టోబర్ 1వ తేదీన జరగనుంది. సెప్టెంబరు 20వ తేదీ ఉదయం 6 నుండి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. సెప్టెంబరు 26వ తేదీ రాత్రి 7 నుండి 9 గంటల వరకు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. సెప్టెంబరు 27వ తేదీ సాయంత్రం 5.45 నుండి 6.15 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజరోహణం జరుగనుంది. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా ముఖ్యంగా అక్టోబరు 1న గరుడవాహనం, అక్టోబరు 2న స్వర్ణరథం, అక్టోబరు 4న రథోత్సవం, అక్టోబరు 5న చక్రస్నానం జరుగుతాయి. తొమ్మిదో రోజు అక్టోబర్ 5వ తేదీ ఉదయం 6 నుంచి 9 గంటల వరకు చక్రస్నానం, రాత్రి 9 నుంచి 10 గంటల వరకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.తిరుమల బ్రహ్మోత్సవాలకు రావాలని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని అమరావతిలో టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి కలిసి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. బ్రహ్మోత్సవాలకు

# 2024 జనవరి నుంచి లోకేష్ పాదయాత్ర



విజయవాడ, సెప్టెంబర్ 22, యాత్రలంటే బామ్మగారి తిరుపతి యాత్ర, కాశీయాత్రో అనుకునేవారు. కాలక్రమంలో భక్తిపూర్వకంగానే కాదు, సామాజిక న్యాయం కోసమో, రాజకీయలబ్ధికో ఒక యాత్రకు వెళ్లడం చూస్తున్నాం. ఇపుడు రాను రాను యాత్ర అంటే పాదయాత్రలకే అధిక ప్రాధాన్యం ఏర్పడింది. రాజకీయపార్టీలవారు అన్ని ప్రాంతా ల్లోనూ ప్రజలకు తమ అజెండానో, మానిఫెస్టోనో తెలియజేడానికి, ఓటర్లను తమవేపు తిప్పుకోవడానికీ పాద యాత్రలు చేపడుతున్నారు. వీటికీ రంగుమారి పాదయాత్రలే విజయరహస్యాలు అన్న అభిప్రా యాలు స్థిరమైనాయి. ఒక్క పాదయాత్ర వీలయినంత దూరం చేస్తే రాజకీయభవితను మార్చే స్తుందన్న గట్టి నమ్మ కం ఇపుడు రాజకీయపార్టీల అధినేతల నుంచి మామూలు కార్యకర్తకూ ఏర్పడింది. ఏపీలో ప్రజల ఆకాంక్షలు కాపాడేందుకు, వారి ఆశలు ఫలించేలా చేయడానికి, వారి వ్యధలను తొలగించ డానికి తాజాగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు సిద్ధమయ్యారు. రాష్ట్రాన్ని జే గ్యాంగ్ సంకెళ్ల నుంచి తప్పించడానికి ఆయన కంకణం కట్టుకున్నారు. ప్రతీ ప్రాంతంలోనూ ప్రజలు వైసీ పీ పాలన పట్ల విముఖతతోనే ఉన్నారు. ఇటీవల వైసీపీ గడపగడపకు అనే కార్యక్రమం ఘోరంగా విఫలం కావడం అందుకు గొప్ప ఉదాహరణ. మూడేళ్ల పాలనలో ప్రజలకు ఇదమిద్ధం చేసిన మేలు అంటూ ఏమీ లేకపోగా హామీలు, ఉపన్యాసాలు, బోధనలే ఎక్కువయ్యాయి. వాస్తవానికి రాష్ట్రంలో అభి వృద్ధి అనేది ఏరంగంలోనూ కనిపించడంలేదు. పైగా విపక్షాల మీద దుర్భాషలాడుతూ విరుచుకు పడటం తప్ప ప్రత్యేకించి చేస్తున్నదేమీ లేదు. ఇది ప్రజలు ఇటీవలి కాలంలో మరింత బాగా గమనిస్తున్నారు. ప్రశ్నించేవారిపై దాడులు చేపటటడం తప్ప సంక్షేమపరంగా చేస్తున్నదేమీ లేదు. ఈ పరిస్థితుల్లో, నారా లోకేశ్ పాదయాత్రకు ముహూర్తం ఖరారైంది. నారా లోకేశ్ రాష్ట్ర వ్యాప్త పాదయాత్రకు జనవరిలో శ్రీకారం చుట్టనున్నారు. సంక్రాంతి పండుగ తర్వాత ఆయన పాదయాత్ర ప్రారంభం అవుతుంది. నిజానికి అక్టోబర్ నుంచే రాష్ట్ర వ్యాప్త పాదయాత్ర చేపట్టాలని లోకేశ్ మొదట అనుకున్నారు. ఆ దిశగా కొంత కసరత్తు కూడా చేశారు. కానీ అంతర్గత చర్చల తర్వాత ఆ ముహూర్తాన్ని జనవరికి మార్చారు. ఎన్నికల వాతావరణం నెలకొన్నతర్వాత చివరి ఏడాదిలో పాదయాత్ర చేస్తే వ్యూహాత్మకంగా కలిసివస్తుం దని టీడీపీ నాయకత్వం నిర్ణయించింది.వచ్చే జనవరిలో లోకేశ్ పాదయాత్ర ప్రారంభిస్తే ఆపై ఏడాది మార్చి నాటికి మొత్తం 450 రోజుల సమ యం ఉంటుందని టీడీపీ నేతలు లెక్కగట్టారు. 2024 మార్చి నాటికి ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉం ది. అప్పటికి రాష్ట్రం మొత్తం పాదయాత్ర పూర్తవుతుందని టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి. చిత్తూరు జిల్లా నుంచి పాదయాత్ర ప్రారంభించాలని లోకేశ్ ప్రాథమికంగా నిర్ణయించారు. రాయలసీమ నుంచి ప్రారంభ మయ్యే లోకేశ్ పాదయాత్ర ఉత్తరాంధ్రలో ముగుస్తుంది. వీలున్నంత వరకూ ఏపీలోని అన్ని ప్రాంతాలనూ లోకేశ్ పాదయాత్ర స్పృశించేలా రూట్ మ్యాప్ను టీడీపీ నేతలు రూపొందిస్తున్నారు.వైఎస్ జగన్ ప్రతిపక్షనేతగా పాదయాత్ర చేసినప్పుడు వారంలో రెండు రోజులు విరామం ఇచ్చేవారు. ప్రతి శుక్రవారం హైదరాబాద్ లో సీబీఐ కోర్టుకు హాజరు కావలసి ఉండడంతో ఆ రోజుతో పాటు మరో రోజు కూడా విశ్రాంతి తీసుకుని ఐదు రోజులు మాత్రమే జగన్ నడిచేవారు. అయితే.. తనకు కోర్టు హాజరు సమస్య లేదు కాబట్టి వారంలో ఏడు రోజులూ పాదయాత్ర చేయాలని లోకేశ్ భావిస్తున్నట్లు ఆయన సన్ని హితవర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రం ఉమ్మడిగా ఉన్నప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు ప్రతి పక్ష నేతగా పాదయా త్ర చేశారు.

# హైదరాబాద్ లో మళ్లీ వానలు

హైదరాబాద్, సెప్టెంబర్ 22, కొన్ని రోజులుగా ఎడతెరిపినిచ్చిన వరుణుడు మళ్లీ తన ప్రతాపం చూపించాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. బండ్లగూడ, మణికొండ, నార్సింగి, రాజేంద్ర నగర్, అత్తాపూర్, కిస్మత్ పూరా, గండిపేట్, ఆరాంఘర్, శంషాబాద్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అలాగే పాత బస్తీ చాంద్రాయణ గుట్ట, ఫలక్‌నుమా, బర్కాస్, మియాపూర్, చందానగర్, మదీనా గూడ, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్ ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు పూర్తిగా జలమయయ్యాయి. అలాగే చిక్కడపల్లి, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, బాగ్‌లింగంపల్లి, కవాడిగూడ, బోలక్‌పూర్, దోమలగూడ, గాంధీనగర్ జవహర్ నగర్, లోయర్ ట్యాంక్ బండ్ ప్రాంతాల్లోనూ రోడ్లు చెరువులను తలపించాయి.అలాగే బోరబండ, ఎర్రగడ్డ, సనత్ నగర్, ఎస్ఆర్ నగర్, వెంగల్ రావు నగర్, యూసఫ్ గూడ, మైత్రివనం, అమీర్‌పేట , పంజాగుట్ట, ఖైరతాబాద్, సోమాజిగూడ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లోనూ వర్షం పడుతోంది. కాగా వర్షానికి నగరంలోని పలు ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ఉద్యో?గులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొంతమంది వాహనదారులు గంటల తరబడి మెట్రో పిల్లర్ల కింద నిరీక్షించాల్సి వచ్చింది. కాగా బంగాళఖాతంలో అల్పపీడన ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు నగరవాసులకు సూచిస్తున్నారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది.

# మొగుడికి పెళ్లి చేసిన భార్య

తిరుపతి, సెప్టెంబర్ 22, (న్యూస్ పల్స్)సాధారణంగా భర్తలు వేరొక స్త్రీల వలలో పడకుండా ఓ కంట కనిపెడుతూ ఉంటారు భార్యలు. ఒక వేళ పరాయి స్త్రీలతో సంబంధాలుంటే నానారబస చేసి భర్తకు బుద్ధి వచ్చేలా చేస్తారు. ఐతే ఓ భార్య అందుకు విరుద్ధంగా భర్త ప్రేమించిన టిక్‌టాక్ యువతితో దగ్గరుండి, అలంకరించి మరీ బుధవారం రెండో పెళ్లి చేసింది ఓ భార్య. భర్త వేరొక యువతిని ఇష్టపడ్డాడని తెలిసి ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో స్థానికులందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. తిరుపతి జిల్లా డక్కిలి మండలంలోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన ఓ యువకుడు డిగ్రీ వరకు చదివాడు. టిక్‌టాక్‌లో వీడియోల ద్వారా పాపులర్ అయిన అతనికి తొలుత విశాఖకు చెందిన ఓ యువతితో పరిచయం ఏర్పడింది. అదికాస్తా ప్రేమకు దారితీసింది. కొన్నాళ్లు ఇద్దరూ చనువుగా ఉన్నా.. తర్వాత ఇద్దరూ విడిపోయారు. ఆ తర్వాత మళ్లీ టిక్‌టాక్‌లోనే పరిచయమైన కడపకు చెందిన మరో యువతిని పెళ్లి చేసుకున్నాడు. ఇంతలో తొలుత ప్రేమించిన విశాఖపట్నం టిక్‌టాక్ ప్రేయసి తిరుపతిలోని ప్రియుడి ఇంటికి సడెన్ ఎంట్రీ ఇచ్చింది. ఐతే అప్పటికే అతనికి పెళ్లయిందని తెలుసుకుని, వెనుదిరిగి వెళ్లకుండా యువకుడి భార్యతో మాట్లాడి, అతనిని ప్రేమించానని, అందరం కలిసి ఇదే ఇంట్లో ఉందామని చెప్పడంతో అతని భార్య మొదట కంగారు పడినా చివరకు అంగీకరించింది. దీంతో భర్తను, భర్త ప్రియురాలిని స్వయంగా అలంకరించి, ఇద్దరికీ వివాహం జరిపించింది.



# బద్వేల్ లో తెలుగుదేశం భారీ ఆందోళన

బద్వేలు బద్వేల్ లో గురువారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన జరిగింది. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై తెలుగుదేశం పార్టీ ఈ ఆందోళన చేపట్టింది. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు టీవీఎస్ రవి నాయకత్వంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన జరిపి కదం తొక్కారు. స్థానిక నెల్లూరు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. విశ్వవిద్యాలయం మేల్ పేరు మార్పు చేస్తూ ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులు నకలను పార్టీ నాయకులు కార్యకర్తలు కాల్చి దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు దాటిందని ప్రజలకు మంచి చేయకపోగా వారిని మరింత కష్టాలపాలు చేసిందని ఆరోపించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి పేరు మార్చడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిగజారుడు తనానికి నిదర్శమని ఆరోపించారు. ఒక్క అవకాశం అంటూ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని అధోగతి

**ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం**

**ప్రభుత్వ ఉత్తర్వులు కాల్చివేత**

**మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నాయకత్వంలో కదం తొక్కిన పార్టీ నాయకులు కార్యకర్తలు**

పాలు చేయడం కాకుండా లక్షల కోట్ల రూపాయలు చేశాడని ఆరోపించారు. ప్రజలు నమ్మినందుకు వారిని అన్ని విధాలుగా నాశనం చేశాడని ఆరోపించారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టిన గాక అన్యాయమని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు నమోదు చేయించి వారిని జైలు పాలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా ప్రతిపక్ష నేతలపై ఎక్కడలేని కేసులు పెట్టడం వారిని మానసిక ఇబ్బందులకు గురి చేయడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల హామీలు తుంగలో తొక్కారని నవరత్నాలు నవ రంద్రాలుగా మారి వాటికి తూ ట్లు పొడిచినట్లు ఆరోపించారు. అనేక కేసుల్లో హైకోర్టు ప్రభుత్వానికి చీవాట్లు పెట్టిన ముఖ్యమంత్రి లో ఏమాత్రం మార్పు లేకపోవడం సోషల్ చేయమన్నారు. జగన్ను నమ్మినందుకు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇప్పుడు చెంపలు వేసుకుంటున్నారని విమర్శించారు. పాలన చేతగా ఉన్నప్పుడు గౌరవంగా తప్పుకుంటే మంచిదన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని తల్లి చెల్లి కూడా నమ్మడం లేదన్నారు. అలాంటి అప్పుడు రాష్ట్ర ప్రజలు ఎలా నమ్ముతారని ఆమె ప్రశ్నించారు. రెండు రాష్ట్రాల ప్రజలకు తెలుగువారికి ఆరాధ్య దైవమైన దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేరు మార్పు చేయడానికి ఎలా మనసు ఒప్పిందని ఆమె సూటిగా ప్రశ్నించారు. గతంలో ఉన్న మహనీయుల పేర్లు మార్చడం తప్ప జగన్మోహన్ రెడ్డికి ఇంకేమి తెలియదని ఆమె ఏదేవ చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాలు పూర్తిగా దిగజారి పోయినట్లు విజయమ్మ ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి నైతిక విలువలకు ఎప్పుడో తిలోదాకాలు ఇచ్చారు. ఇక ఆయనను సాగనంపవలసిన బాధ్యత రాష్ట్ర ప్రజలపై ఉన్నన్నారు రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆమె తెలిపారు. ఓనమాలు కూడా తెలియని జగన్మోహన్ రెడ్డి ప్రజలు నమ్మి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువస్తే తుగ్లక్ పాలన చేస్తున్నాడని ఆమె ఆరోపించారు.

# శ్రీ వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా లలితా పీఠం ప్రత్యేక కార్యక్రమాలు



. కర్నూలు సెప్టెంబర్ 23:తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కర్నూలు లోని పాత పట్టణంలో వెలసిన శ్రీ లలితా పీఠం నందు అక్టోబర్ మూడవ తేది దుర్గాష్టమి రోజున లలితా సహస్రనామ పారాయణం మరియు హరికథా కార్యక్రమం, నాలుగవ తేది మహర్నవమి సందర్భంగా మాతృమూర్తులచే లక్ష కుంకుమార్చన, ఐదవతేది విజయదశమి సందర్భంగా అన్నమాచార్య సంకీర్తనలతో పాటు విజయదశమి పర్వదిన విశిష్టతపై ధార్మిక ప్రవచనం ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, లలితా పీఠం పీఠాధిపతులు శ్రీ గురు సుబ్రహ్మణ్యం స్వామి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ గురు సుబ్రహ్మణ్యం స్వామి మాట్లాడుతూ శ్రీవారికి తిరుమలలో జరిగే విధంగా, సమాజంలో భక్తిభావన కలిగించే విధంగా లలితా పీఠం నందు శరన్నవరాత్రి ఉత్సవములు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కర్నూలు నగరంలోని అరోరా నగర్ లోని శ్రీ రాజరాజేశ్వరీ దేవస్థానం, చాగలమర్రి లోని శ్రీ పట్టాభి రామాలయం , మిడుతూరు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు, హరికథా, బుర్రకథ, అన్నమాచార్య సంకీర్తనలు, ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి తెలిపారు.

ఇస్కాన్ కర్నూలు నగర బాధ్యులు శ్రీరామకృష్ణ ప్రభూజీ, ఆవొపా జిల్లా అధ్యక్షులు గోనూరు యుగంధర్ శ్రేష్టి, లలితా సహస్రనామ మండలి అధ్యక్షులు తెల్లాకుల జ్ఞానేశ్వరమ్మ, లలితా పీఠం కార్యనిర్వాహకులు కుమారి మేడా భవాని, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి బైసాని సురేష్, విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ శేషయ్య, కామధేను గోశాల వ్యవస్థాపకులు బి .శ్రీరాములు కళాకారుల సంఘం అధ్యక్షులు తూర్పాటి నారాయణతో పాటు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులందరూ కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు.

# కర్నూలు నగర కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ విభాగం

## చైర్మన్ గా షేక్ ఖాజా హుస్సేన్





కర్నూలు నగర కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ విభాగం చైర్మన్ గా షేక్ ఖాజా హుస్సేన్ గారు నియమితులైన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు శ్రీ ఎం సుధాకర్ బాబు గారు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ కండువా వేసి నియామక పత్రం అందజేసిన అనంతరం సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో నియంత పాలన సాగుతోందని దేశ సంపదను ప్రైవేటుపరం చేయడం వల్ల అంబానీ అధానీల ఆదాయ సంపద ప్రపంచ కుబేరులు స్థానంలో మొదటి స్థానంలో ఉన్నాడని దేశ ప్రజలపై నిత్యావసర ధరలు గ్యాస్ పెట్రోలు డీజిల్ ధరలు పెరిగాయని దేశ ప్రజలను ఆర్థికంగా ఇబ్బందుల పాలు చేస్తున్నారని నోట్ల రద్దుతో దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని రాహుల్ గాంధీ గారి భారత్ జోడో యాత్రలో ప్రజల స్పందన చూసి బిజెపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారాడని సుధాకర్ బాబు గారు విమర్శించారు అనంతరం నూతనంగా ఎన్నికైన కర్నూలు నగర ముస్లిం మైనారిటీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు పదవి ఇచ్చినా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ సాకే శైలజనాథ్ గారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు గారికి రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ చైర్మన్ దాదా గాంధీ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నగరంలో ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్నందున పార్టీకి అంకితభావంతో కృషి చేసి వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ గారిని ప్రధానిగా చేయడమే తమ ఆశయమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి ఏ కరుణాకర్ బాబు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జిలు దామోదరం రాధాకృష్ణ బి క్రాంతి నాయుడు జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు బి బతుకన్న ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకుడు అబ్దుర్ రహ్మాన్ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ అమరేందర్రెడ్డి కర్నూలు సిటీ సోషల్ మీడియా ఇన్చార్జి రవికుమార్ ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఎం సుంకన్న గోవిందు మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షురాలు ఎస్ ప్రమీల ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖయ్యూమ్ షిరాజ్ చాంద్ బాషా ఖాజ మున్నా ఫరూక్ యూసుఫ్ అబ్దుల్లా మొదలు రెండు వందల మంది కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థుల నీటి కష్టాలు...



కోసిగి :- రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు నేడు కార్యక్రమం ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తగ్గకుండా ప్రభుత్వ పాఠశాలలో వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ కర్నూలు జిల్లా కోసిగి మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మాత్రం విద్యార్థుల కష్టాలను పట్టించుకునే నాథుడు లేకపోయాడు.గత కొద్దిరోజులుగా పత్రికలలో కోసిగి బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కష్టాలపై పలుకు కథనాలు వచ్చినా ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం జరగలేదు.మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత త్రాగడానికి మంచినీరు లేక విద్యార్థులు ప్లేట్లను పట్టుకుని రోడ్లపైకి హోటల్లో వద్దకు మంచినీటి కోసం వెళ్ళడం రోజూ కనిపిస్తున్న దృశ్యమే స్వచ్ఛంద సంస్థ అయిన ఆర్డిటి పాఠశాలలో ఫిల్టర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినప్పటికీ అది కాస్త రిపేర్ రావడంతో నిరుపయోగంగా ఉండిపోయింది.పాఠశాల ఆవరణంలో ఉన్న నీరు ఉప్పునీరు కావడం వల్ల విద్యార్థులు మాత్రం తమకు రోజు హోటల్ వద్దకు రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తమ బాధను వెలిబుచ్చారు.ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఫోన్ ద్వారా వివరణ కోరగా ఫిల్టర్ ప్లాంట్ రిపేరు చేసే వ్యక్తులు అందుబాటులో లేకపోవడం వల్ల లేట్ అయిందని రెండు మూడు రోజుల్లో రిపేరు చేసి పాఠశాలలోనే స్వచ్ఛమైన త్రాగునీరందిస్తామని తెలియజేశారు...


# ఇంట్రెస్టింగ్... గ్లోబల్ ఇష్యూతో మెగా హీరో మూవీ







గని సినిమాతో నిరాశ పర్చిన వరుణ్ తేజ్ కాస్త గ్యాప్ తీసుకుని కొత్త సినిమా ను మొదలు పెట్టేందుకు సిద్ధం అయ్యాడు. ఈసారి ఈ మెగా హీరో కేవలం తెలుగు ప్రేక్షకులను మాత్రమే కాకుండా పాన్ ఇండియా ప్రేక్షకులను టార్గెట్ చేయబోతున్నాడు. ఈ విషయం పై పలు ఆసక్తికర వార్తలు మెగా కాంపౌండ్ నుండి వినిపిస్తున్నాయి. తాజాగా ఒక ఇంట్రెస్టింగ్ విషయం మెగా కాంపౌండ్ నుండి బయటకు వచ్చింది. వరుణ్ తేజ్ 13వ సినిమా ఒక గ్లోబల్ ఇష్యూ తో రూపొందబోతుందని.. అందుకే ఆ కథతో ప్రతి ఒక్కరు కూడా కనెక్ట్ అవుతారు అంటూ సమాచారం అందుతోంది. తప్పకుండా ఈ సినిమా భారీగా ఉ ంటుందంటూ సినిమాపై అంచనాలు పెంచే విధంగా లీక్స్ ఇస్తున్నారు. ఈ భారీ యాక్షన్ డ్రామా షూటింగ్ ను అక్టోబర్ 10వ తారీకు మొదలు పెట్టబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. సినిమాలో విలన్ పాత్రకు గాను వినయ్ రాయ్ ని సంప్రదించారని.. మిక్కీ జే మేయర్ సంగీతాన్ని అందించబోతున్నాడని తెలుస్తోంది. బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మించనున్న ఈ సినిమా కు సంబంధించిన మరిన్ని విషయాలు అతి త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది.గద్దలకొండ గణేష్ సినిమాతో సక్సెస్ దక్కించుకున్న వరుణ్ తేజ్ గని మరియు ఎఫ్ 3 సినిమా లతో నిరాశ పర్చాడు. కనుక ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉ న్నాయి. అక్టోబర్ లో సినిమా మొదలు అవ్వబోతున్న నేపథ్యంలో సినిమా వచ్చే ఏడాది సమ్మర్ చివర్లో విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ సినిమా భారీ యాక్షన్ సన్నివేశాలు కలిగి ఉంటుందనే సమాచారం అందుతోంది.




# రకుల్ తెర వెనుక ట్రైనింగ్ ఇంట్రెస్టింగ్!



ఎలాంటి పాత్రలోనైనా నటి పరకాయ ప్రవేశం చేయకపోతే పనవ్వదు. నటిగా సక్సెస్ కావాలంటే వందశాతం పనిచేయాల్సిందే. ఈ క్రమంలో దర్శకులు చెప్పినట్లు నడుచుకోవాలి. వాళ్ల సృజనాత్మకతను మ్యాచ్ చేయగలగాలి. అందుకే సాహసోపేతమైన పాత్రల విషయంలో దర్శకులు ముందుగానే ట్రైనప్ చేస్తారు. దానికి సంబంధించి టెస్ట్ షూట్..ఫోటో సెషన్స్ నిర్వహిస్తుంటారు.అలా అన్నిరకాలు గా వర్కౌట్ అవుతుందంటేనే? ఆ హీరోయిన్ ని ఫైనల్ చేస్తారు. ముఖ్యంగా కొత్త వాళ్ల విషయంలో ఇలాంటివి తరుచూ జరుగుతుంటాయి. చాలా రేర్ గానే సీనియర్లు ఇలాంటి పరీక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే రకుల్ ప్రీత్ సింగ్ మాత్రం సీనియర్ నటి అయినా పర్ఫెక్షన్ కోసం దర్శకుడు చెప్పకుండానే తనకు తానుగానే సెల్ఫ్ ట్రైనింగ్ తీసుకున్నట్లు ఆలస్యంగా రివీల్ చేసింది.ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ హిందీలో 'డాక్టర్ జి' చిత్రంతో పాటు...'థాంక్ గాడ్' చిత్రాల్లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. డాక్టర్ జీ లో మెడికల్ స్టూడెంట్ పాత్రలో కనిపించనుంది. తాజాగా ఆ పాత్రకి సంబంధించి తనుకు తానుగా ఎలా ట్రైనప్ అయిందో రివీల్ చేసింది. గైనకాలజిస్ట్ పాత్ర కోసం ఆమె ఓ ప్రొఫెషనల్ డాక్టర్ ని ముందుగానే కలిసి ఎలా ఉండాలి? అన్న వివరాలు అడిగి తెలుసుకుందిట.' మెడికల్ క్యాంపస్ కామెడీలో తన పాత్రతో మెప్పించేలా చేయడానికి శిక్షణ పొందిన వైద్య విద్యార్థి నుండి వైద్య పరికరాలను ఎలా వినియోగించాలి. డాక్టర్లా ప్రవర్తించడం ఎలా అనే అంశాల్ని స్వయంగా అడిగి తెలుసుకుందిట. అవసరమైన చోట మ్యానరిజమ్ ఎలా ఉంటుందన్నది అడిగి తెలుసుకున్నట్లు చెప్పుకొచ్చింది.అలాగే 'థాంక్ గాడ్' లో పోలీస్ పాత్ర కోసం బాగానే శ్రమించింది. ప్రొఫెషనల్ పోలీస్ అధికారి ఎలా నడుచుకోవాలో? దానికి సంబంధించి నేరుగా పోలీస్ యూనిఫాం వేసిన రియల్ పోలీసుల్నే సంప్రదించిందిట. ఉమెన్ పోలీస్ మ్యానరిజమ్ ఎలా ఉంటుంది? ఏ కేసుని ఎలా డీల్ చేస్తారు? వంటి అంశాలు పోలీసుల్నే అడిగి తెలుసుకుందిట.ఇవన్నీ సినిమా ప్రారంభానికి ముందు డైరెక్టర్ పాత్ర గురించి చెప్పగానే ఆ పాత్రల కోసం రకుల్ ఈ విధంగా ప్రాక్టీస్ సెషన్స్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. మొత్తానికి రకుల్ మరోసారి ఫ్యాషినేటెడ్ నటిగా నిరూపించుకునే ప్రయత్నం ప్రశంసనీయం. మెగాస్టార్ చిరంజీవి కెరీర్ ఆరంభంలో నటుడిగా సక్సెస్ అవ్వడానికి ఎంతో శ్రమించారు. పాత్ర గురించి చెప్పగానే దానికి సంబంధించి ఎలా ఉండాలి? అన్నది ఆయనకు ఆయనగానే సొంతంగా ప్రాక్టీస్ చేసేవారు. మెగాస్టార్ ఆ క్వాలిటీ అప్పట్లో చాలా మంది దర్శకుల్ని ఆకట్టుకుంది. ఆయన క్రమశిక్షణ...నటుడిగా సక్సెస్ కావాలి అన్న కసి పట్టుదలే మెగాస్టార్ ని చేసిందన్నది తెలిసిందే.

# భువీకి మద్దతుగా ఆసీస్ దిగ్గజం.. మంచి ఫినిషర్ అంటూ ప్రశంసలు



ఇటీవల ఫామ్ కోల్పోయి తంటాలుపడుతున్న టీమిండియా వెటరన్ పేసర్ భువనేశ్వర్ కుమార్ బౌలింగ్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుదీర్ఘ అనుభవం కలిగిన భువీ ఇలా బౌలింగ్ చేస్తే ఎలా..? అని భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సైతం అతడి బౌలింగ్‌పై అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఆసియా కప్‌తో పాటు ఆసీస్ తో తొలి టీ20లో.. డెత్ ఓవర్లలో బౌలింగ్ చేస్తూ ధారాళంగా పరుగులిచ్చిన భువనేశ్వర్‌కు ఇక నుంచి చివర్లో బంతిని ఇవ్వకుంటేనే బెటరనే విమర్శలూ వస్తున్నాయి.ఈ నేపథ్యంలో భువనేశ్వర్‌కు ఆసీస్ దిగ్గజ ఆటగాడు మాథ్యూ హేడెన్ అండగా నిలిచాడు. రెండు మూడు మ్యాచ్‌లలో విఫలమైనంత మాత్రానా భువీని తక్కువగా అంచనా వేయడానికి వీల్లేదని.. డెత్ ఓవర్లలో అతడు కీలక బౌలర్ అన్న విషయాన్ని మరువకూడదని తెలిపాడు.హేడెన్ మాట్లాడుతూ.. 'నేను దానికి (భువీకి డెత్ ఓవర్లలో బంతిని ఇవ్వొద్దు అన్న విమర్శలకు) అంగీకరించను. ఆఖరి ఓవర్లలో భువనేశ్వర్ కీలక బౌలర్. అతడు మంచి ఫినిషర్. అసలు జట్టులో భువీ పాత్ర కూడా అదే. తొలుత ఇన్నింగ్స్ ప్రారంభంలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడమే గాక వికెట్లను తీయాలి. అయితే కెప్టెన్ అతడికి చివర్లో ఒకటి లేదా రెండు ఓవర్లు ఇస్తే ఆ పాత్రకూ న్యాయం చేయాలి. భువీ ఆ పని చేయగల సమర్థుడు కూడా..' అని మద్దతుగా నిలిచాడు.ఆసీస్‌తో తొలి మ్యాచ్‌లో భువీ.. 19వ ఓవర్లో 16 రన్స్ ఇచ్చాడు. మొత్తంగా మొహాలీలో అతడు 4 ఓవర్లలో 52 పరుగులిచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేదు. ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో 19వ ఓవర్లో 16 రన్స్, శ్రీలంకపై 14 రన్స్ ఇచ్చుకున్నాడు. దీంతో భారత్ కీలక మ్యాచ్‌లలో ఓడిపోక తప్పలేదు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190